ఐక్యరాజ్య సమితి వారు, 2025 సంవత్సరాన్ని **అంతర్జాతీయ సహకార సంవత్సరముగా (Inter National Year of Cooperatives-IYC-2025)**గా ప్రకటించియున్నందున ఇందులో భాగముగా సహకార సంఘాల ఆవస్యకత మరియు, సహకార సంఘాల వల్ల ప్రజలకు అందజేయుచున్న ఆర్థిక పరమైన మరియు సాంఘిక పరమైన సేవలుకు సంభందించి వివిద రకాల కార్యక్రమాలు అనగా అవగాహన సదస్సులు, సహకార సంఘాల సభ్యులకు, పాలకవర్గాలకు, సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించి సహకార రంగాన్ని బలోపేతం చేయవలసినదిగా జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (District Cooperative Development Committee-DCDC) చైర్మన్ మరియు జిల్లా కలక్టరు, పార్వతిపురం మన్యం అభివృద్ధి గౌరవ పార్వతిపురం వారి అద్యక్ష్యతన తే 17-02-2025 ది న జరిగినది.






IYC-2025 జనవరి నెల కార్యక్రమాల అమలులో భాగముగా జనవరి నెల 29 మరియు 30 తేదీ 2 రోజులు స్వల్పకాళిక శిక్షణా తరగతులు PACS CEO లకు, మరియు డేటా Entry అపరేటర్లకు, మరియు బ్యాంకు సిబ్బందికి, మరియు సహకార శాఖ సిబ్బందికి "కంప్యూటరైజేషన్ అఫ్ పాక్స్" మీద శ్రీమతి జాన్సీ , DGM,APCOB వారిచే పార్వతీపురం Branch సమావేశ మందిరములో శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగినది. ఇందులో జిల్లా సహకార అధికారి శ్రీ P. శ్రీరామ మూర్తి గారు,GM వాసు గారు DPDM గారు పాల్గొనడం జరిగినది.







IYC-2025 ఫిబ్రవరి నెల కార్యక్రమాల అమలులో భాగముగా మార్కొండపుట్టి Village లో DDM NABARD వారి అధ్యక్షతన ఫిబ్రవరి 28 వ తేదీన సహకార రంగం ద్వారా ప్రజలకు అందజేయుచున్న సేవలు అనగా PACS,స్వయం సహాయక సహకార సంఘములు (SHG's) మత్స్య సహకార సంఘములు (Fisheries) పాల ఉత్పత్తి దారుల సహకార సంఘములు (Dairies) ద్వారా వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ రంగాల వారికీ సహకార సంఘముల ద్వారా వారి అభివృద్ధికి చేపడుతున్న సేవలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో DDM NABARD , PD , DRDA మరియు సిబ్బంది సహకార శాఖ తరుపున R.రమణమూర్తి,అసిస్టెంట్ రిజిస్ట్రార్ మరియు DCCB బ్యాంకు చీఫ్ మేనేజర్ రవికుమార్ పాల్గొనడం జరిగినది.









IYC-2025 మార్చి నెల కార్యక్రమాల అమలులో భాగముగా శ్రీరామదాసు సహకార శిక్షణా కేంద్రం రాజమహేంద్రవరం నుండి (APSC Union) విజయవాడ వారిచే తే06-03-2025ది మరియు తే07-03-2025ది 2 రోజులు స్వల్ప కాళికా శిక్షణా కార్యక్రమములు PACS CEO లకు, మరియు డిపార్ట్మెంట్ అధికారులకు పార్వతీపురం DCCB Branch సమావేశ మందిరములో నిర్వహించడం జరిగినది. మొదటి రోజు సహకార సంఘాల ఎన్నికల కోసం ఓటర్ల జాబితా తయారు నిర్వహణ మరియు 2 వ రోజున APCS Act 1964 సహకార సంఘముల చట్టం యొక్క ముఖ్యమైన సెక్షన్లు,రూల్సు పై శిక్షణ ఇవ్వటం జరిగినది.

ఈ కార్యక్రమములో జిల్లా సహకార అధికారి శ్రీ P. శ్రీరామ మూర్తి గారు, సహకార శిక్షణా కేంద్రం Principal V . శ్రీనివాస్ గారు మరియు రిటైర్డ్ డిప్యూటీ రిజిస్ట్రార్ Y. ఉమా మహేశ్వరరావు గారు పాల్గొనడం జరిగినది



ఆంధ్రప్రభ

**పీఏసీఎస్‌ సీఈవోలకు స్వల్పకాలిక శిక్షణ**

జిల్లా సహకార అధికారి, జిల్లా సహకార ఆడిట్ అధికారి & డివిజనల్ సహకార అధికారి పార్వతీపురం మన్యం జిల్లా వారి కార్యాలయం లలో సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణ ఆంధ్ర (SASA) నిర్వహించిన దృశ్యములు.







PACSs సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణ ఆంధ్ర (SASA) నిర్వహించిన దృశ్యములు.

RBR పేట PACS:




బత్తిలి PACS:



అర్ధలి PACS:



Digitally Signed by P
Srirama Murthy
Date: 10-04-2025 11:40:00
Reason: Approved

## IYC – 08TH -MARCH -2025 TO 25TH - MARCH -2025 PROGRAMMES

1. తేది. 08.03.2025 న **మహిళ దినోత్సవము** సందర్భముగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, విజయనగరం కార్యాలయము నందు ముఖ్య కార్యనిర్వహణాధికారి, శ్రీ ఉమామహేశ్వరరావు వారు మహిళలకు కొన్ని కార్యాక్రమములు నిర్వహించి యున్నారు .







03. Clean and Green Programme. తే.15.3.2025 దిన

జిల్లా సహకార అధికారి, విజయనగరం వారు మరియు డివిజినల్ సహకార అధికారి, విజయనగరం వారు వారి పరిధిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంద్ర (SASA) కార్యాక్రమము దృశ్యములు.













04. <u>గజపతినగరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము యొక్క కార్యకలాపాలపై ర్యాలీ</u>




5. తే 16.3.2025 దిన మహిళా సభ్యులు నుండి మొబిలైజేషన్ డిపాజిట్లు యొక్క అవగాహన సదస్సు.



సం /- పి. రమేష్
జిల్లా సహకార అధికారి
విజయనగరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సహకార శాఖ

| నుండి | వరకు |
| --- | --- |
| టి . ప్రవీణ, M.A., HDCM., | శ్రియుత సహకార కమిషనర్ మరియు సహకార సంఘంలా |
| జిల్లా సహకార అధికారి , | రిజిస్ట్రార్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ . |
| విశాఖపట్నం జిల్లా . | |

<u>రేఖ సంఖ్య 105 /2025 –సి (కూప్) తేది:17.04.2025</u>

<u>అర్యా,</u>

విషయము : సహకార శాఖ – IYC_2025 (అ ం తర్జాతీయ సహకార సంవత్సర ం 2025 ) – జిల్లా సహకార సంఘముల అబివృద్ధి కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయి లో వేడుకలు నిర్వహించుట – ఏడాది పొడువునా నెల వారీగా కార్య చరణ ప్రణాళికా – march 2025 – కార్య క్రమ నివేదిక సమర్పించుట .

సూచిక - లేఖ ఆర్ సి నెంబర్ AGCO6-13034/5/2025 –PAC SEC-సహకార సంఘములు రిజిస్ట్రార్ వర్రి కార్యాలయము గుంటూరు , ఆంధ్ర ప్రదేశ్ తేదీ 21.01.2025.

&&&&&&&

అ ం తర్జాతీయ సహకార సంవత్సర ం 2025 సందర్భంగా సంవత్సరమంతటు నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను జిల్లా కలెక్టర్ వారు ఆమొదించారు.

**<u>2025 – అ ం తర్జాతీయ సహకార సంవత్సర ం మార్చి నెలలో క్రింద కర్యక్రమములు జరిగినవి:</u>**

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా మార్చి నెల 2025 లో మహిళా మ్యూచల్లి ఎయిడెడ్ సహకార సంఘము లో స్త్రీల యొక్క ప్రాతినిధ్యం పెంచుటకు తద్వారా మహిళలు ఆర్ధికంగా మరియూ సాం ఘికంగా స్వలంబన సాధించుట కొరకు సహకార సంస్థలో మహిళలు చురుకుగా పాల్గొనడం అనే అంశం పై సదస్సును నిర్వహించడం జరిగినది. పై సదస్సునుకు వివిధ సహకార సంఘాలనుండి 80 మంది మహిళలు హాజరు అయినారు . జిల్లా సహకార అధికారి, విశాఖపట్నం శ్రీమతి టి. ప్రవీణ గారు, డివిజనల్ సహకార అధికారి శ్రీ పి.దుర్గ ప్రసాద్ గారు, కోపరేటివి ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీ M.రమేష్ బాబు గారు అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీమతి డి. సత్యశ్రీ గారు మరియు కోపరేటివి సిబ్బంది పాల్గున్నారు.

వివిధ రకముల్లైన ఉపయోగములు మరయు మహిళలు సహకార సంస్థలో చురుకుగా పాల్గొనుట వలన కలిగే వివిధ రకముల్లైన సాంఘిక ఆర్థిక లాభాలు ఉపయోగలు మరియు పాల్గొనవలసిన ఆవశ్యకతను గురుంచి విశాఖపట్నం జాయింట్ రిజిస్ట్రార్ /జిల్లా సహకార అదికారి విశాఖపట్నం వారు పై సదస్సు నందు వివరించి యున్నారు.

అలాగే మహిళలు ఆర్ధిక నైపుణ్యాలు సాధించడం ద్వారా, మహిళసాధికారతలను, స్వలంబనను, సామాజిక రక్షణను, మహిళలు సాధించటం అనెడి ముఖ్యమైన అంశమును సదస్సు నందు చర్చించడం జరిగినది మరియు వివిధ ఆర్ధిక సంస్థల ద్వారా ప్రభుత్వం సమకూర్చుకున్న అనేక పథకాలను గురించి, మహిళకు సంబంధించిన సంస్కరణలు గురించి చట్టప్రకారమైన మార్పులు గురించి ప్రధానంగా చర్చించియున్నారు.

Scanned with OKEN Scanner

అలాగే సహకార సంఘాల్లో మహిళలకు నాయకత్వ లక్షణాలను మరియు ఇతర నైపుణ్యాలను అందించుట కొరకు LINAC, NCCT, VAMINICOM వంటి సంస్థలు ట్రైనింగ్ కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తున్నారు వాటి యొక్క పాత్రను సదస్సులో చర్చించి ఉన్నారు

అ 0 తర్జాతీయ సహకార సంవత్సర ం 2025 లో బాగంగా మార్చ్ 2025 నందు జిల్లా లో జరిపిన కార్యాచరణ ప్రణాళికలు, ఇతర కర్యక్రమలా సంబ 0 ధిత ఫోటోస్ మరియూ పేపర్ క్లిపిం గ్లు ఇంధు జతపరిచి సమర్పిం చడమైనది .

ఇట్లు
సంతకం:టి. ప్రవీణ,
తమవిధేయురాలు
జిల్లా సహకార అధికారి
విశాఖపట్నం

Digitally Signed by T
Praveena
Date: 22-04-2025 11:02:05
Reason: Approved

Scanned with OKEN Scanner




Scanned with OKEN Scanner



Scanned with OKEN Scanner




Scanned with OKEN Scanner



Scanned with OKEN Scanner



Scanned with OKEN Scanner

**Monthly activity reports on "IYC2025"**

**DISTRICT NAME:** **ANAKAPALLI**

| S. No. | Month | Activity | Photos | Videos |
|---|---|---|---|---|
| 1 | Mar-25 | Conducted an essay writing competition among the students at High School level at Mandal head quarters regarding role of the PACS for providing credit needs and other services to the farmer members. |     | |

DCO(APSR)-DCO-ANKP,
O/O DISTRICT COOPERATIVE
OFFICER, ANAKAPALLI

Digitally Signed by Ajari
Prema Swarupa Rani
Date: 10-04-2025 12:21:04
Reason: Approved

## <u>అంతర్జాతీయ సహకార సంవత్సరం -2025 (IYC-2025) సందర్భముగా తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం నందు నిర్వహించబడిన కార్యక్రమాల వివరములు.</u>

అంతర్జాతీయ సహకార సంవత్సరం -2025(IYC-2025) నకు సంబంధించి, చేపట్టవలసిన IYC కాలెండర్ ను ది.04-02-2025 న జరిగిన DCDC మీటింగ్ నందు శ్రీయుత జిల్లా కలెక్టర్ తూర్పు గోదావరి జిల్లా వారు ఆమోదించియున్నారు. దీనిని సంబంధిత జిల్లా శాఖ అధికారులకు, సహకార శాఖ అధికారులకు తదుపరి చర్యల కోరకు పంపించడమైనది.






దీనిలో భాగముగా, గత ఫిబ్రవరి, 2025 లో ప్రతిపాదించిన కార్యక్రమము ననుసరించి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘముల కంప్యుటరీకరణ వలన కలుగు ప్రయోజనములు మరియు రైతులకు అ ం దజేయు సేవలపై జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., కాకినాడ మరియు రామదాసు సహకార శిక్షణ కేంద్రం లి., రాజమహేంద్రవరం వారి సౌజన్యముతో రామదాసు సహకార శిక్షణ కేంద్రం లి., రాజమహేంద్రవరం నందు ది.22-2-2025 న సెమినార్ నిర్వ హించబడినది. అందు జిల్లా సహకార అధికారి శ్రీ ఎం. జగన్నాధ రెడ్డి గారు, RCTC ప్రిన్సిపాల్ శ్రీ వి. శ్రీనివాస్ గారు, అధ్యాపకులు శ్రీ ఎ. వెంకటేశ్వర రావు గారు, రాజమహేంద్రవరం డివిజన్ నందలి ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘముల ముఖ్య కార్యనిర్వాహక అధికారులు, సిబ్బంది మరియు రైతులు హాజరు అయినారు. అందు జిల్లా సహకార అధికారి వారు మాట్లాడుతూ మార్చి 30 నాటికీ అన్ని సంఘములు కంప్యుటరీకరణ పూర్తీ చేయాలని, తదుపరి అన్ని లావాదేవీలు ఆన్లైన్ లోనే నిర్వహించాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లావాదేవీలు నిర్వహిస్తున్న విధముగానే సహకార సంఘాలు అన్ని లావాదేవీలను నిర్వహించి సభ్యులందరికీ ఆన్లైన్ రసీదులు మాత్రమే ఇవ్వాలని, ఎ రోజు లావాదేవీలు అ రోజూనే పూర్తీ చేస్తూ పూర్తీ పారదర్శకత తో సంఘములను నడిపించి సభ్యులకు భరోసా కల్పించాలని సూచించారు.

RCTC ప్రిన్సిపాల్ శ్రీ వి.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కంప్యుటరీకరణ వలన కలుగు ప్రయోజనాలు ఆవశ్యకత ను కులంకుషము గా చర్చిం చియున్నారు.










మార్చి, 2025 నెలలో ప్రతిపాదించిన కార్యక్రమునసనుసరించి ది.19-03-2025 న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తొర్రేడు నందు తొర్రేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము లి., తొర్రేడు వారి సౌజన్యముతో ఉన్నత పాఠశాల విద్యార్ధులకు, "గ్రామీణ ప్రాంత మహిళలు రైతుల ఆర్థిక అవసరాలలో ప్రాథమిక సహకార సంఘాల పాత్ర" అను విషయముపై వ్యాస రచన పోటి నిర్వహించబడినది. మొత్తం 39 మంది విద్యార్ధులు పాల్గొన్నారు వారికీ ప్రోత్సాహక బహుమతులు అందించడం తో పాటు సహకార సూత్రాలు మరియు ప్రస్తుత కాలములో "సహకార రంగాల ఆవశ్యకత'' అను విషయములపై విద్యార్ధులకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమములో జిల్లా సహకార అధికారి శ్రీ ఎం. జగన్నాథ రెడ్డి గారు, విభాగ సహకార అధికారి శ్రీ ఎం. కనక దుర్గ రెడ్డి గారు, ఫాకల్టీ శ్రీ ఎ. వెంకటేశ్వర రావు గారు, తొర్రేడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధికారిక పర్సన్ ఇన్ ఛార్జ్ శ్రీమతి కే. ఉమా పార్వతి గారు, ముఖ్య కార్యనిర్వాహక అధికారి శ్రీ కే.సత్యనారాయణ గారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు మరియు రైతులు హాజరు అయినారు.

M.jagannada Reddy
జిల్లా సహకార అధికారి (FAC),
తూర్పు గోదావరి జిల్లా,
రాజమహేంద్రవరం.

Digitally Signed by
M.jagannada Reddy
Date: 19-04-2025 17:03:13
Reason: Approved

Konaseema District

# విద్యార్థుల్లో సృజనను వెలికి తీయాలి



జన ప్రతిధ్వని / ఉప్పలగుప్తం

విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా సహకార శాఖ అధికారి ఎస్. మురళీకృష్ణ సూచించారు. 2025 అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా శనివారం భీమనపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలోని 8,9 తరగతి విద్యార్థులకు గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కె.భవ్యశ్రీ ప్రథమ,సిహెచ్,కీర్తిశ్రీ ద్వితీయ,కె.గీతిక తృతీయ స్థానాలను సాధించారు.విజేత విద్యార్థులకు జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ బహుమతులు అందజేసి దేశవ్యాప్తంగా ఈ ఏడాది అన్ని సహకార సంఘాలు అనేక కార్యక్రమాలు చేపట్టాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సహకార అధికారి ఎన్.రాధా కృష్ణారావు, జిల్లా ట్రైనింగ్ ఇన్ ఛార్జ్ ఆదిమూలం వెంకటేశ్వరరావు, ఎంఇఒ,కె.కిరణ్ బాబు సహకార సంఘాల సిఇఒ లు పోలిశెట్టి దుర్గాప్రసాద్,చిక్కం లింగయ్య నాయుడు,ఎంవివి సత్యానందం(బాబి), కె.శ్రీనివాసరాజు,ఆకుల సూరిబాబు,గణేశ్వరరావు, ఎన్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను పెంపొందించేందుకు కృషి

**ప్రజాశక్తి - ఉప్పలగుప్తం**

విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కషి చేయాలని జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.మురళీకృష్ణ సూచించారు.2025 అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా శనివారం భీమనపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలోని 8,9 తరగతి విద్యార్థులకు గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కె.భవ్యశ్రీ ప్రథమ, సిహెచ్.కీర్తిశ్రీ ద్వితీయ, కె.గీతిక తృతీయ స్థానాలను సాధించారు. విజేతలకు జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ బహుమతులు అందజేసి దేశవ్యాప్తంగా ఈ ఏడాది అన్ని సహకార సంఘాలు అనేక కార్యక్రమాలు చేపట్టాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సహకార అధికారి ఎస్.రాధా కృష్ణారావు, జిల్లా ట్రైనింగ్ ఇన్‌ఛార్జ్ ఆదిమూలం వెంకటేశ్వరరావు, ఎంఇఒ కె.కిరణ్‌బాబు సహకార సంఘాల సిఇఒ లు పోలిశెట్టి దుర్గాప్రసాద్, చిక్కం లింగయ్య నాయుడు, ఎంవివి.సత్యానందం, కె.శ్రీనివాసరాజు, ఆకుల సూరిబాబు, గణేశ్వరరావు, ఎన్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ

# గ్రామాల అభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర గణనీయం

**● సహకారశాఖ జిల్లా అధికారి మురళీకృష్ణ**

ఉప్పలగుప్తం, మార్చి 15(ఆంధ్రజ్యోతి): భారత దేశంలో గ్రామాల అభివృద్ధికి సహకార సంఘాలు గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయని సహకారశాఖ జిల్లా అధికారి ఎస్.మురళీకృష్ణ అన్నారు. మండలంలో ఆయన పర్యవేక్షణలో శనివారం అంతర్జాతీయ సహకార సంవత్సరం-2025 వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర అనే అంశంపై హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. భీమనపల్లి శ్రీమతి శిరంగు రంగనాయకమ్మ జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో డివిజనల్ సహకార అధికారి వి.రాధాకృష్ణారావు, జిల్లా ట్రైనింగ్ ఇన్‌చార్జి ఆదిమూలం వెంకటేశ్వరరావు, ఎంఈవో కె.కిరణ్‌బాబు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు వి.రమేష్‌బాబు, డి.రాజారత్నం, వి.వెంకటనారాయణ, ఇన్‌చార్జి హెచ్‌ఎం అరవ స్వామినాయుడు, సహకార సీఈవోలు పోలిశెట్టి దుర్గాప్రసాద్, మంచెం బాబి, చిక్కం లింగయ్యనాయుడు, కె.శ్రీనివాసరాజు, ఆకుల సూరిబాబు, ఆకుల గణేష్, ఎన్.సతీష్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా ది.15.03.2025 న గౌరవ కలెక్టర్ చేతులు మీదగా యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా మార్చి 2025 నివేదిక.

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా లోని శ్రీయుత గౌరవ కలెక్టర్ గారు అయిన శ్రీమతి C. నాగరాణి, ఐ.ఏ.ఎస్., గారిచే ఆమోదించబడిన యాక్షన్ ప్లాన్ అమలులో భాగంగా అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 (IYC-2025) ది. 15.03.2025 న కలెక్టర్ వారి కార్యాలయములో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించదమైనది.





2) ) ది. 19.03.2025 న అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) లో భాగంగా యండగండి విశాల సహకార పరపతి సంఘము లి., యండగండి గ్రామములో రైతులు మరియు సంఘ సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది గ్రామీణ ప్రగతికి సహకార సంఘముల ఆవశ్యకత గురించి గ్రామమంతా నినాదములతో ర్యాలీ నిర్వహించడమైనది.










# సహకార సంఘాలతోనే గ్రామాల అభివృద్ధి

ఉండి, మార్చి 19(ఆంధ్రజ్యోతి): సహకార సంఘాలతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జిల్లా సహకార బ్యాంక్ అధికారి ఎం.నాగరాజు అన్నారు. బుధవారం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకుని యండగండి విశాల సహకార సంఘం బ్యాంక్ వద్ద జెండాను ఆవిష్కరించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బ్యాంక్ కార్యదర్శి చెరుకువాడ రవికుమార్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ జోనల్ విద్యాధికారి కె.బోజరంగరాజు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రమణమూర్తి, రామదాసు ...కార సంవత్సరం ప్రాముఖ్యతను వివరించారు. భీమవరం సబ్ డివి... ...కారి జి.సత్యనారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ హనుమంత... ...నజ్యోతి, సహకార సిబ్బంది పాల్గొన్నారు.

# Krishna District

<u>సహకార రంగం బలోపేతానికి చర్యలు</u>

కెడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయములో శుక్రవారం ది .28.02.2025 న పిఎసిఎస్ ల సిఇఓలతో నిర్వహించిన సమావేశము నందు జిల్లా సహకార అధికారి గారు మాట్లాడుతూ 2025 ను అంతర్జాతీయ సహకార సంవత్సరముగా ప్రకటించారని, సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయనే అంశంపై ఈ ఏడాది సహకార రంగంలో ఎన్నో మార్పులు తీసుకు వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారని, స్థిర అభివృద్ధి లక్ష్యాలు 2030 నాటికి అందుకోవాలంటే ప్రపంచ దేశాలు సహకార రంగంలో పురోగమిస్తేనే సాధ్యమవుతుందని ఐక్యరాజ్యసమితి గుర్తించడం అభినందనీయమని, జిల్లాలోని పిఎసిఎస్ లలో కంప్యూటరీకరణ చేరుకుందని తెలిపినారు . సదరు సమావేశము నందు కెడిసిసి బ్యాంకు సిఇఓ శ్రీ శ్యాం మనోహర్ , డివిజినల్ కో ఆపరేటివ్ అధికారి శ్రీ వి .వి.ఫణి కుమార్, జనరల్ మేనేజర్ బిఎల్.చంద్రశేఖర్, కెబి రంగరాజు తదితరులు పాల్గొన్న సమావేశము నందు తొలుత ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కో ఆపరేటివ్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు.








అన్ని సంఘాల కంప్యూటరీకరణ

బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న కేడీసీసీ బ్యాంకు సీఈవో, జిల్లా సహకార అధికారి తదితరులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని సహకార సంఘాలను మార్చి నాటికి కంప్యూటరీకరణ చేసేందుకు కృషి చేస్తున్నామని జిల్లా సహకార అధికారి కె.చంద్రశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం మచిలీపట్నంలోని కేడీసీసీ బ్యాంకు కంప్యూటరైజేషన్ ఆఫ్ పీఏసీఎస్‌లు అనే అంశంపై సెమినార్ నిర్వహించగా ఆయన ప్రసంగించారు. సంఘాల్లో కంప్యూటరీకరణ ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. పీఏసీఎస్‌లలో డిజిటల్ విధానం అందుబాటులోకి వస్తే సేవలు త్వరితగతిన, పారదర్శకంగా అందించడానికి దోహద పడుతుందన్నారు. కేడీసీసీ బ్యాంకు సీఈవో ఎ.శ్యామ్‌మనోహర్ మాట్లాడుతూ కంప్యూటరీకరణ ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ త్వరితగతిన పూర్తి చేయడానికి బ్యాంకు పరంగా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. అధికారులు వీవీ ఫణికుమార్, బీఎల్ చంద్రశేఖర్, ఏపీ రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ జోనల్ విద్యాధికారి రంగరాజు తదితరులు ప్రసంగించారు

Scanned with OKEN Scanner



సహకార రంగం బలోపేతానికి చర్యలు

Scanned with OKEN Scanner

<u>అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025</u>

ది.08.03.2025 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు 2025 జిల్లా కేంద్రమైన మచిలీపట్టణం నందు DRDA & MEPMA సభ్యుల ఆధ్వర్యంలో జరిగినదని, సదరు సమావేశము నందు IYC 2025 యొక్క ప్రాముఖ్యత తెలియజేయడ మైనదని జిల్లా సహకార అధికారి గారు తెలియ జేసినారు.










<u>ప్రజా సంక్షేమానికి సహకార సంఘాల తోడ్పాటు</u>

అంతర్జాతీయ సహకార సంవత్సరము-2025 ను పురస్కరించుకొని ది గుడివాడ కొ ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నందు గురువారం ది.20.03.2025 న నిర్వహించిన సమావేశము నందు ప్రజా సంక్షెమానికి, అభివృద్ధికి సహకార సంఘాలు ఎంతగానో ఉపయోగ పడతాయని, వాటిని బలోపేతం చేయడానికి అంతా కృషి చేయాలని సహకార రంగం అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు వివరిస్తూ జిల్లా సహకార అధికారి సిబ్బందికి పలు సూచనలు చేసినారు. సదరు సమావేశము నందు జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీ వి ఆర్ వి రమణారెడ్డి, గుడివాడ విభాగ సహకార అధికారి శ్రీ వి వి ఫణి కుమార్, బ్యాంకు పర్సన్ ఇన్ చార్జ్ శ్రీ సి హెచ్ రవి కుమార్, బ్యాంకు సిఇఓ టి ఎస్ ఆర్ చౌదరి వివిధ సహకార సంఘాల అధికారులు పాల్గొన్నారు.





సహకార సంఘాల బలోపేతమే లక్ష్యం

● సహకార సంఘాల జిల్లా అధికారి చంద్రశేఖర్‌రెడ్డి



సహకార సంఘాల అభివృద్ధిపై సమావేశం



ప్రజా సంక్షేమానికి సహకార సంఘాల తోడ్పాటు



సహకార సంఘాల బలోపేతం లక్ష్యం : చంద్రశేఖరరె

<u>వక్కలగడ్డ మరియు తిప్పనగుంట పిఎసిఎస్ లలో కంప్యూటరీకరణ పై అవగాహన సదస్సులు</u>

ది.22.03.2025 న వక్కలగడ్డ పిఎసిఎస్ నందు మరియు తిప్పనగుంట పిఎసిఎస్ నందు కంప్యూటరీకరణ పై సభ్యులతో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగినది.







<u>LIC Employees Co-op Bank, Machilipatnam నందు IYC-2025 పై అవగాహన సదస్సు</u>

LIC Employees Co-op Bank, Machilipatnam నందు ది.21.03.2025 న నిర్వహించిన సదస్సు నందు అంతర్జాతీయ సహకార సంవత్సరము-2025 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయనే విషయాన్ని విశదీకరించారు . సదరు సదస్సు నందు LIC Employees Co-op Bank

రీజనల్ మేనేజర్ పాల్గొని జిల్లా సహకార అధికారి వారిని సన్మానించినారు . సదరు సదస్సు నందు విభాగ సహకార అధికారి, మచిలీపట్టణం వారు పాల్గొన్నారు.













<u>కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు, మచిలీపట్టణం వారు విజయవాడ నందు నిర్వహించిన సమావేశము</u>

కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు , మచిలీపట్టణం వారు జిల్లాలోని పిఎసిఎస్ ల పర్సన్ ఇన్ చార్జ్ కమిటీలకు ది.28.03.2025 న జనరల్ బాడీ సమావేశము మరియు అంతర్జాతీయ సహకార

సంవత్సరము-2025 యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ నిర్వహించిన సమావేశము నందు డిపార్ట్ మెంటల్ స్టాఫ్ మరియు బ్యాంకు స్టాఫ్ పాల్గొన్నారు.

| | | |
|---|---|---|
|  |  |  |

భవదీయ,

కె.చంద్రశేఖర రెడ్డి,

జిల్లా సహకార అధికారి,

కృష్ణా, మచిలీపట్నం.

Digitally Signed by K
Chandra Sekhara Reddy
Date: 11-04-2025 16:09:25
Reason: Approved

# అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా ది.10.03.2025 న గౌరవ కలెక్టర్ చేతులు మీదగా లోగో మరియు స్టాంప్ అవిస్క్వరణ.

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా పల్నాడు జిల్లా లోని శ్రీయుత గౌరవ కలెక్టర్ గారు అయిన శ్రీ పి. అరుణ్ బాబు, ఐ.ఏ.ఎస్., గారి అద్యక్షతన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ. గోనేరే సూరజ్ ధనంజయ్, ఐ.ఏ.ఎస్., మరియు జిల్లా సహకార అభివృద్ధి కమిటి సబ్యులు చేతులు మీదగా అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) లోగో మరియు స్టాంప్ ది.10.03.2025 న కలెక్టర్ వారి కార్యాలయములో ఆవిస్కరించడం జరిగింది.





సాక్షి

# పరస్పర సహకారంతో అభివృద్ధి



ఐవైసీపై పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, జేసీ, అధికారులు

- ఈ ఏడాది అంతర్జాతీయ సహకార ఏడాదిగా గుర్తింపు
- పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**నరసరావుపేట:** ఐక్యరాజ్యసమితి ఈ ఏడాదిని అంతర్జాతీయ సహకార ఏడాదిగా గుర్తించినందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. దీనికి సంబందించిన ఐవైసీ పోస్టర్‌ను సోమవారం సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించి, కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు.

**వేస్ట్ పికర్స్‌కు బల్ల బండ్లు అందజేత..**

చెత్తను సేకరించే వృత్తి నుంచి వ్యాపార రంగంలోకి ఎస్టీ యానాదులు మార్పు చెందాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆకాంక్షించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్ పికర్స్‌కి జీవనోపాధులు మెరుగుపర్చుకునేందుకు నాలుగు చక్రాలు, మూడు చక్రాల బల్లబండ్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో–ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, నరసరావుపేట ఏరియా కో–ఆర్డినేటర్ తోకల సాంబయ్య పాల్గొన్నారు.

**పీ–4 కార్యాచరణలో భాగస్వాములు కండి**

స్వర్ణాంధ్ర–2047లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పీ4 విధానం అమలుకు కసరత్తు జరుగుతోందని, ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సీపీఓ ఆధ్వర్యంలో పీ–4కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. జేసీ సూరజ్ గనోరే, డీఆర్వో మురళి పాల్గొన్నారు. అదేవిధంగా ఢిల్లీ నుంచి జల్ శక్తి మంత్రిత్వ శాఖ జల్‌శక్తి అభియాన్ 'జల్ సంచయ్ జన్ భగీదారి'పై దేశవ్యాప్తంగా 80 జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వర్చువల్ విధానంలో కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్. పాటిల్ నిర్వహించిన సమీక్షకు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి పాల్గొన్నారు.

# శ్రీయుత గౌరవ కలెక్టర్ గారు అయిన శ్రీ పి. అరుణ్ బాబు, ఐ.ఏ.ఎస్., గారి అద్యక్ష తన జిల్లా సహకార అభివృద్ధి కమిటి మీటింగ్ ది.13.03.2025 న కలెక్టర్ వారి కార్యాలయములో జరిగినది

శ్రీయుత గౌరవ కలెక్టర్ గారు అయిన శ్రీ పి. అరుణ్ బాబు, ఐ.ఏ.ఎస్., గారి అద్యక్ష తన జిల్లా సహకార అభివృద్ధి కమిటి మీటింగ్ ది.13.03.2025 న కలెక్టర్ వారి కార్యాలయములో జరిగినది. దానిలో బాగంగా శ్రీయుత జిల్లా సహకార అధికారి, పల్నాడు జిల్లా, నరసరావుపేట వారు ఐయిన శ్రీ ఎం. వెంకటరమణ గారు, జిల్లా సహకార సంఘం అభివృద్ధి కమిటి సమావేశం లో ఎజండా మరియు అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సంవత్సరం మొత్తం ప్రణాళిక గురించి అందరి సభ్యులు కి వివరించడం జరిగినది.



ABN ఆంధ్రజ్యోతి

## సహకార సొసైటీల్లో కంప్యూటరీకరణ పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

● కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేట, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సహకార సొసైటీల్లో కంప్యూటరీకరణను 20తేదీకల్లా పూర్తి చేయాలని కలెక్టర్ పి అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లాలోని 59 సంఘాలు ఈ సంఘాలుగా మార్చాలని ఈ అంశంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టరేట్‌లో గురువారం జరిగిన జిల్లా సహకార ఐదో అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంవత్సర కాలంగా సంఘాల కంప్యూటరీకరణలో పురోగతి సరిగాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సరిగా పనిచేయని సంఘ సీఈవోలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని జిల్లా సహకార అధికారిని ప్రశ్నించారు. కంప్యూటరీకరణ పూర్తిచేసే విషయంలో పని చేయని వారిపై 21న చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కామన్ సర్వీస్ సెంటర్లుగా అన్ని సేవలు రైతులకు అందజేయాలని సూచించారు. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌కు సీఎస్‌సీ సెంటర్లను సిద్ధం చేయాలన్నారు. ఈపూరు, పాకాలపాడు సంఘాల్లో కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి అన్నిస్థాయిలలో అనుమతులు పొంది త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంఘాల పరిధిలో ఉన్న మల్టీపర్పస్ గోడౌన్లను ఖాళీగా ఉంచకుండా పంటలు నిల్వ చేసుకునేందుకు గోదాముల సేవలు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు. 10 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలు ఏర్పాటుకు ఆమోదిస్తూ, సంబంధిత ఏరియా మేనేజర్లతో సమావేశమై తదుపరి సమావేశం నాటికి పురోగతి చూపాలని కోరారు. అవసరమైన చోట మల్టీపర్పస్ గోడౌన్లను గ్యాస్ గోడౌన్లుగా మార్పు చేసేందుకు ఆమోదం తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో ఎన్‌పీఏ వసూళ్లు ఈ నెలాఖరుకు 80 శాతం, జూన్ నాటికి నూరు శాతం వసూలు పూర్తి చేయాలని బ్యాంక్ సీఈవోను ఆదేశించారు.

### అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025

ఐక్యరాజ్య సమితి 2025 సంవత్సరంను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిందని, దాని ప్రకారం మార్చి నుంచి డిసెంబరు వరకు చేపట్టవలసిన వివిధ కార్యక్రమాలను సమావేశంలో ఆమోదించిన ప్రణాళిక ప్రకారం ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో విధిగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో కమిటీ కన్వీనర్, జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ, నాబార్డ్ డీడీఎం శరత్ డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హీరాలాల్, జిల్లా పంచాయతీ అధికారి భాస్కరరెడ్డి, జిల్లా పశుసంవర్థక శాఖాధికారి కాంతారావు, జిల్లా మత్స్య శాఖాధికారి సంజీవరావు, గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో, కృష్ణవేణి, నరసరావుపేట డివిషనల్ సహకార అధికారి నాగశ్రీనివాస్, జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

14/03/2025 | PALNADU(PALNADU DISTRICT) | Page : 24
Source : https://epaper.andhrajyothy.com

1. **జిల్లా సహకార అధికారి, పల్నాడు జిల్లా, నరసరావుపేట వారు మరియు జిల్లా సహకార తనిఖీ అధికారి, & విభాగేయ సహకార అధికారి, నరసరావుపేట వారి ఆఫీస్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) ది.19.03.2025 న ఆఫీస్ స్టాఫ్ తో నిర్వహించినప్పటి దృశ్యములు.**











vivo Y51 · RAMESH
Mar 15, 2025, 11:07


vivo Y51 · RAMESH
Mar 15, 2025, 10:55

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) ది.19.03.2025 న PACSs స్టాఫ్ తో నిర్వహించినప్పటి దృశ్యములు.

### 1. అంగలూరు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం




### 2.అనుపాలెం ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం




## 3.బొల్లాపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం





## 4.ఇక్కుర్రు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం





## 5. కారుమంచి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం





## 6.కోమరవల్లిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం









## 7. క్రోసూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం





## 8. లక్కరాజు గార్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



## 9. నరుకుళ్ళపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం







## 10. నూజెండ్ల ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం





## 11. పెదమద్దురు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం.






## 12. సొలస ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం





## 13. విప్పర్ల ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం.





## 2. కంప్యూటీకరణ పై సంఘు సి.ఇ.ఓ లకు శిక్షణా కార్యక్రమం ది.22.03.2025 న @నరసరావుపేట జి.డి.సి.సి. బ్యాంకు రిజినల్ ఆఫీస్

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా ఎం. వెంకటరమణ జిల్లా సహకార అధికారి, పల్నాడు జిల్లా, నరసరావుపేట అద్యక్షతన సంఘు సి.ఇ.ఓ లకు కంప్యూటీకరణ పై శిక్షణా కార్యక్రమం ది.22.03.2025 న నరసరావుపేట జి.డి.సి.సి. బ్యాంకు రిజినల్ ఆఫీస్ నందు జరిగింది.

దానిలో బాగంగా జిల్లా సహకార అధికారి, పల్నాడు జిల్లా, నరసరావుపేట వారు మాట్లాడుతూ ఇకపై సహకార సంఘములలో అన్నీ లావాదేవీలు ఆన్ లైన్ ద్వారానే నిర్వహించాలని, అన్నీ వాణిజ్య బ్యాంకుల మాదిరి సహకార సంఘములు పనిచేయాలి అని అవసరము అయితే తగిన ఫర్నిచర్ సమకూర్చుకోవాలని తెలిపారు. గో-లైవ్ వెళ్ళిన అన్నీ సంఘాలు ముందుగా నెట్ వర్క్ పనితీరును పరీక్షించుకోవాలని చెప్పారు. సభ్యులు డేట సరిగ్గా నమోదు ఇయినది లేనిది లాగిన్ చేసి పరిశీలించుకోవాలని కోరారు. సిబ్బందిలో అవసరమైన వారికీ శిక్షణ ఇవ్వాలని సూచించారు. సిస్టం ఆడిట్ లో బాగం గా అన్నీ మాడ్యూల్స్ సరిగ్గా పని చేస్తున్నయో లేదో పరీక్షించుకోవాలని సూచించారు. రియల్ టైం ఎంట్రి ప్రారంభించాలని, ఏ రోజుకుకారోజు ఆన్లైన్ ల్వదేవిలు సక్రమంగా చేస్తూ సమస్యలు వస్తే వెంటను పరిష్కరించేందుకు ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. జిల్లలో 59 సహకార సంఘముల గాను 38 సహకార సంఘములలో గో లైవ్ కు వెళ్ళిన సి.ఇ.ఓలు, జిల్లా సహకార ఆడిట్ అధికారి డి. శ్రీనివాస రావు, బ్యాంకు సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది పాల్గొన్నారు. దానికి సంబదించిన ఫొటోస్ మరియు పేపర్ క్లిపింగ్స్.








ఆంధ్రప్రభ

## ఆన్‌లైన్‌లో లావాదేవీలు చేయాలి




మాట్లాడుతున్న వెంకట రమణ

నరసరావుపేట మార్చి 22 ఆంధ్రప్రభ :ఇకపై సహకార సంఘాలలో అన్ని లావాదేవీలు ఆన్లైన్ ద్వారానే నిర్వహించవలసి ఉందని జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ అన్నారు . అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా శనివారం జిల్లా సహకార బాంక్ ఆవరణ లో పిఎసిఎస్ సీఈఓ లకు నిర్వహించిన శిక్షణాకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాణిజ్య బ్యాంక్ ల మాదిరి సహకార సంఘాలు పనిచేయాలని, అవసరమైతే అందుకు తగిన ఫర్నిచర్ సమకూర్చుకోవాలని తెలిపారు. సభ్యులకు ఆన్లైన్ సేవలు అందించాలని చెప్పారు. జిల్లాలో 59 పిఎసిఎస్ లకు గాను 38 గో లైవ్ కు వెళ్లిన సీఈఓ లు, బ్యాంకు సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది జిల్లా సహకార ఆడిట్ అధికారి డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సహకార సంఘాల్లో ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించాలి

**నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే :** జిల్లాలోని అన్ని సహకార సంఘాల్లో ఇకపై అన్ని లావాదేవీలు ఆన్‌లైన్‌లో నిర్వహించాలని జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ అన్నారు. జిల్లా సహకార బ్యాంకు ఆవరణలో ఐక్యరాజ్య సమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటన చేసిన నేపథ్యంలో విధి, విధానాలపై శనివారం సొసైటీల సీఈవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వాణిజ్య బ్యాంకుల తరహాలో సహకార సంఘాలు పని చేయాలని, తగిన సామగ్రి సమకూర్చుకోవాలని చెప్పారు. సహకార సంఘాల సభ్యులకు ఆన్‌లైన్ సేవలు అందించాలని సూచించారు. జిల్లా సహకార ఆడిట్ అధికారి డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఓ.సి.నెం.1236/2022ఎ1 మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ
తేది.22-03-2025

**వేలము ప్రకటన**

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ వారు తెలియజేయునది ఏమనగా 2025-26 ఆర్థిక సంవత్సరమునకు నగరపాలక సంస్థ పరిధిలోని మాంసము మరియు చేపల మార్కెట్లు మరియు జంతు వధశాలల యందు ఆశీలు వసూలు చేసుకొను హక్కునకు గాను ది.28-03-2025న శుక్రవారం ఉదయము 11.00 గంటలకు బహిరంగ వేలము నగరపాలక సంస్థ కార్యాలయము, మంగళగిరి నందు నిర్వహించబడును. కావున బహిరంగ వేలములో పాల్గొనదలచినవారు నిర్ధేశించిన సాల్వేన్సీ సర్టిఫికెట్‌లో ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది. మిగతా వివరముల కొరకు ఆఫీసు పనివేళల యందు నగరపాలక సంస్థ కార్యాలయము రెవిన్యూ విభాగము నందు సంప్రదించగలరు.

సం/- కమీషనరు
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇండియన్ బ్యాంక్
సీతమ్మధార బ్రాంచ్
డోర్ నెం.50-96-8/5, మొదటి అంతస్థు, ప్లాట్ నెం.ఎమ్‌విజి-23, సీతమ్మధార, ఎమ్‌విపి లేఅవుట్, విశాఖపట్నం - 530013. ఫోన్. 0891-2723300

(Appendix IV) స్వాధీనత ప్రకటన
రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)




## సహకార సంఘాల్లో ఆన్‌లైన్ లావాదేవీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సహకార సంఘాల్లో ఇకపై అన్ని లావాదేవీలూ ఆన్‌లైన్ ద్వారానే నిర్వహించాలని జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ చెప్పారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 సందర్భంగా శనివారం నరసరావు పేట లోని జిడిసిసి బ్యాంక్ ఆవరణలో పిఎసిఎస్ సీఈఓలకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. వాణిజ్య బ్యాంక్‌ల మాదిరి సహకార సంఘాలు పని చేయాలని, అవసరమైతే అందుకు తగిన ఫర్నిచర్ సమకూర్చుకుని సభ్యులకు ఆన్లైన్ సేవలు అందించాలని చెప్పారు. అన్ని పిఎసిఎస్‌లు ముందుగా నెట్‌వర్క్ పని తీరు పరీక్షించుకోవాలని, సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. రియల్ టైమ్ ఎంట్రీ ప్రారంభించాలని, ఏ రోజుకారోజు ఆన్‌లైన్ లావాదేవీలు సక్రమంగా చేయాలని చెప్పారు.

Date: 2025-03-23, Edition:Guntur, Pg.No: 4
Source: https://epaper.prajasakti.com

## ఆన్‌లైన్‌లోనే సహకార సంఘాల లావాదేవీలు




**నరసరావుపేట:** ఇకపై సహకార సంఘాలలో అన్ని లావాదేవీలు ఆన్‌లైన్ ద్వారానే నిర్వహించాలని జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ పేర్కొన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా శనివారం జిల్లా సహకార బ్యాంక్ ఆవరణలో పీఏసీలు, సీఈవోలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వాణిజ్య బ్యాంక్‌ల మాదిరి సహకార సంఘాలు పనిచేయాలన్నారు. అవసరమైతే తగిన ఫర్నిచర్ సమకూర్చుకోవాలని తెలిపారు. సభ్యులకు ఆన్‌లైన్ సేవలు అందించాలని చెప్పారు. గో లైవ్‌కు వెళ్లిన అన్ని పీఏసీలు ముందుగా నెట్‌వర్క్ పనితీరును పరీక్షించుకోవాలని చెప్పారు. సభ్యుల డేటా సరిగ్గా నమోదైందో లేదో లాగిన్ చేసి పరిశీలించుకోవాలని కోరారు. సిబ్బందిలో అవసరమైన వారికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. సిస్టమ్ ఆడిట్‌లో భాగంగా అన్ని మాడ్యూల్స్ సరిగ్గా పని చేస్తున్నాయో లేదో పరీక్షించుకోవాలని సూచించారు. రియల్ టైం ఎంట్రీ ప్రారంభించాలని, ఏ రోజుకుకారోజు ఆన్‌లైన్ లావాదేవీలు సక్రమంగా చేస్తూ సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించేందుకు ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. జిల్లాలో 59 పీఏసీలకుగాను 38 పీఏసీలలో గో లైవ్‌కు వెళ్లిన సీఈవోలు, జిల్లా సహకార ఆడిట్ అధికారి డి.శ్రీనివాసరావు, బ్యాంకు సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

23/03/2025 | Palanadu(Palanadu District) | Page : 7
Source : https://epaper.sakshi.com/

## 3. ది.25.03.2025 న సహకార సంఘాల సభ్యులకు PACS నందు కంప్యూటీకరణ పై అవగాహన కార్యక్రమం నిర్వహణ

**అ ) పాకాలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం**

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా పల్నాడు జిల్లా లోని పాకాలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో, వ్యవసాయ సహకార సంఘాల సభ్యులకు కంప్యూటరీకరణపై అవగాహన కల్పించే అవగాహన కార్యక్రమం_25.03.2025 వ తేదీన జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులకు డిజిటల్ సాంకేతికత ఉపయోగించి సంఘాల నిర్వహణను సమర్థవంతంగా చేసుకునే మార్గాలను వివరించారు.


కంప్యూటరీకరణ ద్వారా సంఘాల లావాదేవీలు పారదర్శకంగా ఉంటాయని, సభ్యులకు నేటి ఆధునిక వ్యవస్థలతో అనుసంధానం అవ్వడం ఎంతో ప్రయోజనకరమని వారు వివరించారు. ముఖ్యంగా లెక్కల నిర్వహణ, డేటా భద్రత, ఆన్‌లైన్ లావాదేవీల వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా సంఘ పర్సన్ ఇన్చార్జి గారైన ఎం వి నరసయ్య సంఘ సీఈఓ గారు అన్నదాత సాయిబాబు మరియు సంఘ సిబ్బంది పాల్గొని, సభ్యులకు మార్గదర్శనం చేశారు. అలాగే, సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, సంఘాల డిజిటలైజేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా సభ్యులు తమ సంఘాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కావాల్సిన నూతన సమాచారాన్ని అందిపుచ్చుకున్నారు. **పాకాలపాడు** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యక్రమం కు సంబంధించిన ఫొటోస్ మరియు పేపర్ క్లిపింగ్స్ క్రింద ఇవ్వబడినవి..







కంప్యూటరీకరణపై అవగాహన కల్పిస్తున్న నరసయ్య

## కంప్యూటరీకరణపై సెమినార్

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

వ్యవసాయ సహకార సంఘాల సభ్యులకు కంప్యూటరీకరణపై సెమినార్ నిర్వహించారు. సత్తెనపల్లి మండలం పాకాలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవగాహన కల్పించారు. సొసైటీ పర్సన్ ఇన్చార్జి ఎంవి నర సయ్య డిజిటల్ సాంకేతికత ఉపయోగించి సంఘాల నిర్వహ ణను సమర్థవంతంగా చేసుకునే మార్గాలను వివరించారు. కంప్యూటరీకరణ ద్వారా సంఘాల లావాదేవీలు పారదర్శకంగా ఉంటాయని, సభ్యులకు నేటి ఆధునిక వ్యవస్థలతో అనుసంధానం అవ్వడం ఎంతో ప్రయోజనకరమని వారు వివరించారు. ముఖ్యంగా లెక్కల నిర్వహణ, డేటా భద్రత, ఆన్‌లైన్ లావాదేవీల వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ అన్నదాత సాయిబాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### ఆ) దుర్గి పి.ఏ.సి.ఎస్

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా పల్నాడు జిల్లా లోని దుర్గి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో శ్రీయుత సంఘ పి. ఐ సి. శ్రీ. ఎస్,కే. రహంతుల్లా,అసిస్టెంట్ రిజిస్టర్ , గారి అధ్యక్షతన జరిగిన మెంబెర్స్ కి కంప్యూటరీకరణపై అవగాహన ప్రోగ్రాం ది.25.03.2025 న దుర్గి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆఫీస్ నందు జరిగిన ఫొటోస్.





### ఇ) ఎడ్లపాడు పి.ఎ.సి.ఎస్

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా పల్నాడు జిల్లా లోని ఎడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో శ్రీయుత సంఘు పి. ఐ సి. శ్రీమతి. పి. ఫిబి సీనియర్ ఇన్స్పెక్టర్, , గారి అధ్యక్షతన జరిగిన మెంబెర్స్ కి కంప్యూటరీకరణపై అవగాహన ప్రోగ్రాం ది.25.03.2025 న ఎడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆఫీస్ నందు జరిగిన ఫొటోస్ మరియు పేపర్ క్లిపింగ్స్.









**పీఏసీఎస్ అందిస్తున్న సేవలపై అవగాహన**

యడ్లపాడు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను పురస్కరించుకుని యడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీపర్సన్ ఇన్‌చార్జి పీబీ మాట్లాడుతూ సంఘ రికార్డుల కంప్యూటరీకరణ, సంఘం అందిస్తున్న సేవల గురించి సభ్యులకు వివరించారు. సంఘం సీఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.



**సాక్షి**

**1 నుంచి యడ్లపాడు సొసైటీలో డిజిటల్ సేవలు**

యడ్లపాడు: ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి యడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్)లో పూర్తిస్థాయి డిజిటల్ సేవలు అందుబాటులోకి వస్తాయని సంఘ అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జి పీపీబీ చెప్పారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను పురస్కరించుకుని యడ్లపాడు సొసైటీలో డిజిటల్ సేవలను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన కంప్యూటర్ రేషనైజేషన్ చేసిన రికార్డుల వివరాలు, సొసైటీ సభ్యులకు అందించే వివిధ సేవలను వివరించారు. సంఘం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ డిజిటల్ సేవలతో సభ్యులకు కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి పూర్తిస్థాయిలో డిజిటల్ సేవలను తమ సొసైటీ అందిస్తుందన్నారు.

26/03/2025 | Palanadu(Narasaraopet) | Page : 3
Source : https://epaper.sakshi.com/

## డిజిటల్ లావాదేవీలపై అవగాహన

యడ్లపాడు మార్చి 25 (ఆంధ్రప్రభ):
అంతర్జాతీయ సహకార సంవత్సరం-2025 పురస్కరించుకుని ఏప్రిల్ 1 నుంచి యడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ)లో డిజిటల్ లావాదేవీలు, ఆన్లైన్ సేవలు అందుబాటులోకి




సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

వస్తాయని సంఘం సీఈవో జి.శ్రీనివాసరావు అన్నారు. యడ్లపాడు సొసైటీలో మంగళవారం సంఘ సభ్యులకు నిర్వహించిన సమావేశంలో సీఈవో మాట్లాడుతూ.. నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. కంప్యూటరైజేషన్ చేసిన రికార్డులు,ఆన్లైన్ సేవల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో సొసైటీ పర్సన్ ఇన్చార్జి పిడి పాల్గొన్నారు.

## ఏప్రిల్ నుండి డిజిటల్ లావాదేవీలు

యడ్లపాడు, మార్చి 25, ప్రభాతవార్త : అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకుని ఏప్రిల్ ఒకటి నుంచి యడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార వ్యవసాయ పరపతి సంఘంలో డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్




సేవలు అందుబాటులోకి వస్తాయని సంఘం సీఈవో జి శ్రీనివాసరావు తెలిపారు. యడ్లపాడు సొసైటీలో మంగళవారం సంఘం సభ్యులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. కంప్యూటరైజేషన్ చేసిన రికార్డులు, ఆన్‌లైన్ సేవల ప్రయోజనాలను సద్వినియాగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సొసైటీ పర్సన్ ఇన్‌చార్జీ పిబి పాల్గొన్నారు.

## 1 నుంచి సొసైటీలో ఆన్‌లైన్ సేవలు

**యడ్లపాడు:** అంతర్జాతీయ సహకార సంవత్సరం- 2025 పురస్కరించుకుని ఏప్రిల్ 1 నుంచి యడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సొసైటీ)లో డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వస్తాయని సంఘం సీఈవో జి.శ్రీనివాసరావు అన్నారు. యడ్లపాడు సొసైటీలో మంగళవారం సంఘ సభ్యులకు నిర్వహించిన సమావేశంలో సీఈవో మాట్లాడుతూ.. నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు.




కంప్యూటరైజేషన్ గురించి వివరిస్తున్న అధికారులు

## కంప్యూటరైజేషన్‌పై సభ్యులకు అవగాహన

ప్రజాశక్తి – యడ్లపాడు

ఎడ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సంఘ సభ్యులకు కంప్యూటరైజేషన్ గురించి సంఘ పిఐసి పిటి, సంఘ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి శ్రీనివాసరావు అవగాహన కల్పించారు.అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను పురస్కరించుకొని రికార్డులను గురించి, సంఘ సభ్యులకు అందుబాటులో ఉన్న వివిధ సేవలను గురించి సభ్యులకు కంప్యూటర్ వివిధ ప్రయోజనాలను గురించి వివరించారు. ఏప్రియల్ ఒకటో తేదీ నుండి సంఘంలో డిజిటల్ లావాదేవీలు ఆన్లైన్ సేవలు అందుబాటులోకి వస్తాయని సంఘ సీఈఓ తెలియజేసినారు.

**ఈ) కారుమంచి పి.ఎ.సి.ఎస్**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అభివృద్ధిలో భాగంగా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళదామని ఇందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు.జిల్లా లో ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాల పని తీరు మరింత మెరుగుపడాలని తద్వారా అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు మరింత మేలు జరిగేలా పనిచేయాలన్నారు. పారదర్శకంగా అర్హులైన వారికి ఋణాల మంజూరు మరియు రికవరీ పై దృష్టి పెట్టాలని ఆదేశించారు.చిత్తూరు జిల్లాలో సహకార శాఖ సిబ్బంది మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పర్యవేక్షకులు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలని, రైతులకు ఋణాల మంజూరులో గల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్నారు.

వ్యవసాయ భూమికి సంబంధించి రికార్డులు సరిగా లేని పక్షంలో ఋణాలు మంజూరు కావడం లేదని, గ్రామ స్లాయిలో విఆర్ఓ, విఏఓల సమన్వయంతో సమస్యకు పరిష్కారం దొరుకుతుందనీ, అవసరం అయితే మండల స్థాయి తహశీల్దార్లతో సమీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న పరిస్థితులలో సైతం ఋణాలు మంజూరులో జాప్యం జరుగుతుందని, బ్యాంక్ వారితో స్వయంగా మాట్లాడి సమస్యలను పరిస్కరించాలన్నారు. పశువుల పెంపకంను ప్రోత్సహించడంలో భాగంగా పాడి రైతులకు బ్యాంక్ ఋణాలు మంజూరుచేసి పశువులు కొనుగోలు చేసేలా పశు సంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రల్ 1 నుండి అన్నీ సహకార సంఘాలలో లావాదేవీలు డిజిటల్ గా నిర్వహించాలని చెప్పారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 లో భాగంగా డిసెంబర్ 2025 వరకు రూపొందించిన ప్రతి కార్యక్రమం యొక్క నివేదికలు మరియు ఫోటోగ్రాఫులు మూల్యాంకనము, ప్రచారం కోసం డాక్యుమెంట్ చేయాలి అని ఆదేశించారు. అనంతరం కలెక్టరు & జిల్లా మెజిస్ట్రేట్ వారి ఆమోధం ప్రకారం మార్చ్ 2025 నెల కార్యాచరణ క్రింది విదముగా నిర్ణయించడమైనది.

| | | |
|---|---|---|
| Mar-25 | 12th - Empowering women through Coops.-District Level Seminar by Zilla Samakhya / Sthreenidhi Coop. Credit Society on role of Women Coops. |
| | 17th to 22nd – Mahila sahakara yojana-Mobilization deposits from women members drive. |

2025 - అంతర్జాతీయ సహకార సంవత్సరము మార్చ్ నెలలో క్రింది కార్య క్రమములు జరిగినవి. DRDA వారి ఆధ్వర్యంలోని డిఆర్‌డిఏ శిక్షణా కేంద్రం నందు జిల్లా సమాఖ్య అద్యక్షులు మరియు జిల్లాలోని అన్నీ మండల సమాఖ్య కమిటీ సభ్యులతో సెమినార్ నిర్వహించడం జరిగినది. మండల సహకార సమాఖ్యనందు గ్రామాలలోని స్త్రీలందరు సభ్యులుగా చేరి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకొని వారి కుటుంబాలను అభివృద్ధి చేసుకోవలసినదిగా తెలిపారు. సహకారమున్న చోటనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మరియు మహిళా పరస్పర సహకార సంఘాలలో అకౌంట్స్ పుస్తకాలు ఏవిధంగా వ్రాయాలి , కమిటి మరియు జనరల్ బాడి సమావేశాలు ఏవిధంగా జరిపించాలి మొదలైన వాటిమీద అవగాహన కల్పించడం జరిగినది.ఇంకా జిల్లానందు 21 మండల మహిళా సమాఖ్యలు రైతు సేవ సహకార సంఘాలుగా MACS ACT నందు రిజిస్టర్ అయివున్నాయని, దాదాపు 15,000 మంది సంఘ సభ్యులుగా ఉంటూ రైతులకు అవసరమైన నాణ్యమైన వస్తువులను తక్కువ ధరకు కొని ఇన్ పుట్స్ ద్వారా అమ్ముతూ, రైతుల వద్ద అధిక దిగుబడి అయిన పంటలను గిట్టుబాటు ధరకు కొని ఔట్పుట్స్ ద్వారా మార్కెట్లో అమ్ముతూ వారు లాభాలను ఆర్జిస్తున్నారని తెలిపారు.

ఇక్యరాజ్య సమితి అంతర్జాతీయ సహకార సంవత్సరంగా 2025 ను ప్రకటించిన సంధర్భంగా డి.సి.సి.బి.లలో మహిళలకు ప్రత్యేకమైన అవని డిపాజిట్ పథకమును నూతనంగా ప్రవేశపెట్టారని, వాటి ప్రయోజనాలను అందరు మహిళలు ఉపయోగించుకొని లబ్ధి పొందాలని డి.సి.సి.బి సిబ్బంధి తెలియజేసారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 లో భాగంగా మార్చ్ 2025 నందు జిల్లా లో జరిపిన కార్యాచరణ ప్రణాళికలు, స్వచ్ఛ-ఆంధ్ర మరియు స్వర్ణ -ఆంధ్ర ఇంకా ఇతర కార్యక్రమాల ఫోటోలు మరియు పేపర్ క్లిపింగ్లు ఇందు వెంట సమర్పించడమైనది.

తమ విధేయురాలు
ఎస్.వి.నాగవర్ధన
జిల్లా సహకార అధికారి,
చిత్తూరు.

నకలు చిత్తూరు జిల్లా కలెక్టరు వారికి తగు సమాచార నిమిత్తం సమర్పించడమైనది.
నకలు జాయింట్ కలెక్టరు, చిత్తూరు వారికి తగు సమాచార నిమిత్తం సమర్పించడమైనది.

Digitally Signed by S V Nagavardhana
Date: 16-04-2025 07:57:02
Reason: Approved

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా శ్రీయుత కలెక్టరు & జిల్లా మెజిస్ట్రేట్, చిత్తూరు వారి కార్యాలయములో గౌరవ కలెక్టర్ గారి చేతుల మీదుగా 22.02.2025 న IYC-2025 లోగో ఆవిష్కరణ జరిగింది. చిత్తూరు జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో 2025 సంవత్సరంను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ 5 వ సమావేశం 22.02.2025 న జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ, ఆరోగ్య శాఖ తదితర సభ్యులతో సమావేశం నిర్వహించారు





587503/2025/SI(C1)-DCOCTR

# పీఏసీఎస్ పనితీరు మెరుగుపడాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా అధికారులు

పారదర్శకంగా అర్హులైన వారికి రుణాలను మంజూరు చేసి, రికవరీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

**క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలి..**

జిల్లాలో సహకార సంస్థ మేనేజర్లు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు రుణాల మంజూరులో ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. వ్యవసాయ భూమికి రికార్డులు సరిగా లేని పక్షంలో రుణాలు మంజూరు కావడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. మండల స్థాయిలో పీఆర్‌ఓ, వీఏఓల సమన్వయంతో సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. అవసరం అయితే జిల్లా స్థాయిలో తహసీల్దార్లతో సమీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. పశువుల పెంపకాన్ని ప్రోత్సహించడంలో పాడి రైతులకు రుణాలు అందించేలా పశుసంవర్ధకశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు విద్యార్థులను సొసైటీలుగా ఏర్పడేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని కోరారు. అనంతరం అంతర్జాతీయ సహకార సంవత్సరంగా 2025ను ప్రకటించిన నేపథ్యంలో పోస్టర్‌లను ఆవిష్కరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా సహకార అధికారిణి నాగవర్ధన, డీసీసీబీ సీఈఓ శంకర్‌బాబు, డీపీఓ సుధాకర్‌రావు, డీఈఓ వరలక్ష్మి పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థ బలోపేతానికి చర్యలు: కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో కలెక్టర్ తొలి సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో సహకార సూత్రాలు- సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా నెలవారీ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన వారికి రుణాల మంజూరు, రికవరీలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్యార్థులు కూడా సొసైటీల వలే ఏర్పడేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేయాలన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం-2025 సంబంధించినపోస్టర్లను జేసీ విద్యాధరి, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. డీసీవో నాగవర్ధన, డీసీసీబీ సీఈవో శంకర్ బాబు, డీపీవో సుధాకర్‌రావు, డీఈవో వరలక్ష్మి, వ్యవసాయశాఖ, పశు సంవర్ధక శాఖల జేడీలు మురళీ కృష్ణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

587503/2025/SI(C1)-DCOCTR

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లకు కంప్యుటరీకరణ-గో లైవ్ పై శిక్షణా కార్యక్రమము



డీసీసీబీలో జరుగుతున్న కంప్యూటరీకరణ ప్రక్రియలో నిమగ్నమైన సిబ్బంది

# ఆన్‌లైన్ బాటలో సింగిల్‌విండోలు

**● జోరుగా కంప్యూటరీకరణ ప్రక్రియ ● ఇప్పటివరకు 55 విండోల్లో పూర్తి**

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘా (సింగిల్‌విండో)ల్లో కంప్యూటరీకరణ ప్రక్రియ దాదాపు కొలిక్కివచ్చినట్లే. దాంతో మాన్యువల్ విధానంలో లావాదేవీలను అంచెలంచెలుగా నిలిపివేస్తారు. విండోలవారీగా నగదు, లెడ్జర్ పుస్తకాలను సీజ్ చేసి.. బీరువాల్లో భద్రపరిచే చర్యలను అధికారులు చేపట్టారు. ఈ ప్రక్రియను పూర్తిచేసిన సింగిల్‌విండోల కార్యాలయాల వద్ద ఈ-ప్యాక్స్ కింద ఏప్రిల్ ఒకటో తేదీనుంచి ఆన్‌లైన్ సేవలు అందించనున్నట్లు నోటీసులు అంటిస్తున్నారు.

## సీబీఎస్ మాడ్యూల్‌లో..

పుస్తకాలతో పనిలేకుండా బ్యాంకుల తరహాలో సింగిల్‌విండోల్లోనూ ఆన్‌లైన్‌లోనే ఎంట్రీలు నమోదు చేస్తారు. డిపాజిట్ల సేకరణ, రుణాల మంజూరు, పద్దులవారీగా బకాయిల వసూళ్లు, బంగారం కుదువ, ఎరువుల అమ్మకాలు, కొనుగోళ్ల లావాదేవీలన్నీ ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఆప్కాబ్, డీసీసీబీ బ్రాంచీల తరహాలోనే కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్(సీబీఎస్) మాడ్యూల్‌లో సాగనున్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో 75 విండోలు ఉన్నాయి. రోజువారీ ప్రత్యక్ష పర్యవేక్షణ ప్రక్రియను జేసీ విద్యాధరి చేపట్టి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఈ కారణంగా ఆదివారం నాటికి 55 విండోల్లో కంప్యూటరీకరణ ప్రక్రియ పూర్తవగా, అక్కడ అనధికారికంగా ఈ-సేవలు ప్రారంభమయ్యాయి. మిగిలిన 20 విండోల్లో సైతం ఈ ప్రక్రియను ఈనెల 25లోగా పూర్తి చేయాలని సహకార శాఖ అధికారులను ఆదేశించారు. దాంతో డీసీసీబీ బ్యాంకు, విండోల అధికారులు, సీఈవోలు, సిబ్బంది, కంప్యూటర్ సహాయకులు, డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో ఈ ప్రక్రియ పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు.

## సభ్యుల వివరాలిలా..

75 సింగిల్‌విండోల పరిధిలో 538834 మంది సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లోకి ఎక్కిస్తున్నారు. వీరిలో 461117 మంది సభ్యుల, 77717 మంది రుణగ్రహీతల వివరాలు ఉన్నాయి. ఈ వివరాల న్నింటినీ రాష్ట్ర సహకార శాఖ ఇచ్చిన పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. ఆన్‌లైన్ సేవల్లో భాగంగా సీఈవో చెక్కర్‌గా, కంప్యూటర్ సహాయకుడు మేకర్‌గా ఉంటారు. చాలాచోట్ల కంప్యూటర్ సహాయకులు లేకపోవడంతో పొరుగుసేవల సిబ్బంది ద్వారా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నారు. దీంతో ఇతర బ్యాంకుల్లో రుణాలు పొందిన, బినామీ రుణాలన్నీ బయటపడుతున్నాయి. పైగా విండోల్లో ఎంత నిల్వ ఉంది, ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. పర్యవేక్షణ ఎక్కువగా ఉండటం వల్ల అక్రమాలకు తావుండదు.

## డీసీసీబీతో అనుసంధానం

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సింగిల్‌విండోలను కంప్యూటరీకరించి డీసీసీబీతో అనుసంధానం చేస్తున్నాం. ప్రస్తుతం 2024-25 ఆర్థిక సంవత్సర లావాదేవీల వివరాలన్నీ సహకార పోర్టల్‌లో నమోదు చేస్తున్నాం. ఈనెల 25లోగా కంప్యూటీకరణ ప్రక్రియ పూర్తి చేసి.. ఏప్రిల్ ఒకటి నుంచి అన్ని విండోల్లో ఈ-సేవలు అందుబాటులోకి తెస్తాం.

**- శంకర్‌బాబు, సీఈవో, డీసీసీబీ, చిత్తూరు**



587503/2025/SI(C1)-DCOCTR



డీసీసీబీలో కంప్యూటరీకరణ చివరిదశ పనుల్లో బిజీగా వున్న సిబ్బంది

# ఇక లెక్క... పక్కా...!

**సింగిల్ విండోల్లో చివరి దశకు డిజిటలైజేషన్**

- ఏప్రిల్ 1 నుంచి ఆన్‌లైన్‌లోనే లావాదేవీలు

చిత్తూరు కలెక్టరేట్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని 75 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (సింగిల్ విండోల) డిజిటలైజేషన్ ప్రక్రియ చివరిదశకు చేరుకుంది. జిల్లాలవారీగా చూస్తే తిరుపతిలో 6, చిత్తూరులో 5, అన్నమయ్య జిల్లాలో 4 సింగిల్ విండోల్లో కంప్యూటరీకరణ పనులు వంద శాతం పూర్తికాగా, మిగిలిన 60 సింగిల్ విండోల్లో ఈనెల 7వ తేదీతో పూర్తిచేసేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు.కంప్యూటరీకరణ పనులు పూర్తి చేసి ఏప్రిల్ 1 నుంచి అన్ని సింగిల్ విండోల్లో లావాదేవీలను ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. సింగిల్ విండోల బలోపేతానికి కేంద్ర ప్రాయోజిత పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఈ డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని చేపట్టింది.తాజా బడ్జెట్‌లోనూ ఈ ప్రక్రియను ప్రత్యేకంగా ప్రస్తావించారు.డీసీసీబీ పరిధిలో 75 సింగిల్ విండోలున్నాయి. వీటిలో డిజిటలైజేషన్ ప్రక్రియ 8 నెలల క్రితం ప్రారంభమైంది. తొలుత నత్తనడకన ఈ ప్రక్రియ సాగడంతో జేసీ విద్యాధరి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రోజువారీ ప్రగతిని సమీక్షించడం ప్రారంభించారు.దీంతో డిజిటలైజేషన్ ప్రక్రియ చురుగ్గా సాగడంతో తుదిదశకు చేరుకుంది. తాజా సమాచారం మేరకు రాష్ట్రస్థాయిలో డిజిటలైజేషన్ ప్రక్రియలో చిత్తూరుజిల్లా నాల్గవస్థానంలో ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సర వివరాలన్నీ రాష్ట్ర సహకార శాఖ ఇచ్చిన సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తున్నారు. 2024 మార్చి 31 నాటికి ఆడిట్ నివేదికలో బ్యాలెన్సులు, వోచర్లు ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారు. సాఫ్ట్‌వేర్‌లో కొన్ని సమస్యలు వస్తుండడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తున్నారు. సింగిల్ విండోలకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్‌లో కొన్ని మార్పులు చేయాల్సిరావడంతో అక్కడక్కడా జాప్యం అనివార్యమౌతోంది. ప్రీమైగ్రేషన్, పేరలల్ రన్, గో ఆన్‌లైన్ ప్రక్రియలు ముగింపు దశలో ఉన్నాయి.


## ● అక్రమాలకు ఇక అడ్డుకట్ట

సింగిల్ విండోల్లో డిజిటలైజేషన్ పూర్తయితే ఏరోజుకారోజు ఎంత బ్యాలెన్స్ ఉంది... ముగింపు నిల్వ వివరాలు పక్కాగా ఆన్‌లైన్‌లో నమోదవుతాయి. గతంలో వలే ఆన్‌లైన్‌లో పాత తేదీలతో వివరాలు నమోదు చేయడం కుదరదు. దీంతో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది. రైతులు చెల్లించిన సొమ్మును విండో సిబ్బంది అదే రోజు ఖాతాలో జమచేయకుండా కొన్నాళ్ళు వాడుకుని తర్వాత జమచేస్తుంటారు. ఇంకొందరు సిబ్బంది సొసైటీల సొమ్ము దుర్వినియోగం చేసి రైతులు చెల్లించలేదంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. డిజిటలైజేషన్ అందుబాటులోకి వస్తే రైతు చెల్లించిన రోజే అతని అప్పుఖాతాకు జమచేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు సెక్రటరి చెప్తేనే రుణగ్రహీత ఎంత చెల్లించారు, ఇంకా ఎంత బకాయి ఉందనే వివరాలు తెలుసుకునే వెసు లు బా టు ఉండేది. ఇక ఆ పరిస్థితి ఉండదు. సొసైటీ ఎంతమందికి అప్పులిచ్చింది, రుణగ్రహీతల వివరాలు, వారు ఎంత చెల్లించారు ... వంటి వివరాలన్నీ ఆయా స్థాయిల్లోనే తెలుసుకోవచ్చు.సింగిల్ విండోల అకౌంటింగ్‌లోనూ పారదర్శకత పెరుగుతుంది. ఏ సమయంలోనైనా విచారణ అధికారి ఏ సమాచారమైనా తెలుసుకోవచ్చు. ఈకేవైసీ చేశాకే రైతులకు రుణాల మంజూరు చేయడం వల్ల నకిలీ రుణగ్రహీతల బెడద తప్పనుంది.

# ఆయుర్వేద

టీటీడీ ఆస్పత్రులను మినహాయిస్తే రాష్ట్ర
హోమియోపతి,నేచురోపతికి సంబంధించి 26 డిస్పెన్సరీ
అనంతరం రాష్ట్రంలో ప్రజలు ఆయుర్వేదం వైపు ఆక

రైతు సేవ సహకార సంఘాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లకు శిక్షణా కార్యక్రమము






Training Programme on
"Project Management and Monitoring for
FPO Cooperatives"


Training Programme on
"Project Management and Monitoring for
FPO Cooperatives"

DRDA వారి ఆధ్వర్యంలోని డిఆర్‌డిఏ శిక్షణా కేంద్రం నందు జిల్లా సమాఖ్య అధ్యక్షులు మరియు జిల్లాలోని అన్నీ మండల సమాఖ్య కమిటీ సభ్యులతో సెమినార్ నిర్వహణ





డి.సి.సి.బి.లలో  మహిళలకు  ప్రత్యేకమైన అవని డిపాజిట్ పథకము పై స్త్రీ లకు అవగాహనా కార్యక్రమము




జిల్లా సహకార శాఖ కార్యాలయము, జిల్లా సహకార ఆడిట్ అధికారి కార్యాలయము మరియు విభాగ సహకార కార్యాలయములలో ఫిబ్రవరి నెల మరియు మార్చి నెలలో మూడవ శనివారము స్వచ్ఛ-ఆంధ్ర మరియు స్వర్ణ-ఆంధ్ర సందర్భంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించదమైనది.

















ఆర్‌సిటిసి అనంతపురము వారిచే ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లకు ఆడిట్ పై శిక్షణా కార్యక్రమము






చిత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘపు కార్యాలయమును గంగాసాగరంలోని కొత్త భవనమునకుమార్పు మరియు క్రొత్తగా DCCB ఏటిఎం ఏర్పాటు గౌరవ చిత్తూరు నియోజక వర్గ శాసన సభ సభ్యులు శ్రీయుత గురజాల జగన్ మోహన్ గారిచే చేయబడినది.




చిత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల్లి
గంగాసాగరం - U.NO:625 - చిత్తూరు








చిత్తూరు ప్రాథమిక వ్యవసాయ స
గంగాసాగరం-U.NO:625 -







# జిల్లా సహకార అభివృద్ధి కమిటీ మీటింగ్ 28-02-2025, వై.యస్.ఆర్.జిల్లా, కడప



శ్రీయుతులు గౌరవ కలెక్టర్ గారైన డాక్టర్. శ్రీధర్ చెరుకూరి ఐ.ఏ.ఎస్ గారి అధ్యక్షత తన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ మీటింగ్ 28-02-2025న కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగినది దానిలో భాగంగా శ్రీయుతులు జిల్లా సహకార శాఖ అధికారి, కడప జిల్లా వారు అయిన శ్రీ జె.సురేష్ కుమార్ గారు జిల్లా సహకార సంఘం అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎజెండా మరియు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సంవత్సరం మొత్తం ప్రణాళిక గురించి అందరి సభ్యులకు వివరించడం జరిగినది మరియు వార్షిక ప్రణాళిక 2025ను ఆమోదించడము జరిగినది.

## ‘అంతర్జాతీయ మహిళా దినోత్సవం’ కార్యక్రమాలు :: వై.యస్.ఆర్.జిల్లా, కడప

## తేదీ: 08-03-2025

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 08-03-2025 వ తేదీన గ్రామీణ అభివృద్ధి సంస్థ కడప వారు మహిళా సంఘాల సభ్యులు సహకార సంఘాలలో పాల్గొనుట అనే విషయంపై సెమినారు నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రివర్యులు అయిన శ్రీమతి అనిత గారు మరియు జిల్లా కలెక్టర్ మొదలగువారు పాల్గొనడం జరిగినది.







అంతర్జాతీయ
మహిళా దినోత్సవ
State Bank Of India
08032025
బ్యాంకు ఋణాలు విడుదల
3,07,00,000/-
మూడు కోట్ల ఏడు లక్షల రూపాయలు మాత్రమే
123456789012
పరిశ్రమల శాఖ, కడప, వై.యస్.ఆర్. జిల్లా.

## సహకార సంఘాలలో/సహకార కార్యాలయములలో

## ‘స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర’ కార్యక్రమాలు :: వై.యస్.ఆర్.జిల్లా, కడప

## తేదీ: 15-03-2025

శ్రీయుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క ఆలోచనలతో ‘స్వచ్ఛత కి సేవ’ ప్రచారము అన్ని రాష్ట్రాలలో అమలు జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో సహకార ఉద్యోగులు, సహకార సంఘ సభ్యులు అందరూ చేతులు కలిపి సచ్చతా డ్రైవ్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి గారి తోడ్పాటుతో ప్రతి మూడవ శనివారము ‘స్వచ్ఛత కి సేవ’ లో సహకార సభ్యులు పాల్గొంటున్నారు.

1) జిల్లా సహకార అధికారి వారి కార్యాలయము, వై.యస్.ఆర్.జిల్లా, కడప.



2) అట్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, అట్లూరు (V&M).



## 3) నాగిరెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, నాగిరెడ్డిపల్లి, C.K.దిన్నె మండలం.



అంతర్జాతీయ సహకార సంవత్సరము 2025ను పురస్కరించుకొని చేపట్టవలసిన కార్యక్రమాలకు ఉద్దేశించిన జిల్లా ప్రణాళిక జిల్లా కలెక్టర్, కడప వారు ఆమోదించడము జరిగినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమాన్ని ప్రతి నెలలో మూడవ శనివారం నాడు నిర్వహించాలని నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమం ప్రతి ప్రభుత్వ కార్యాలయములలో మరియు అన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమం నిర్వహించవలెను. ఈ కార్యక్రమము ద్వారా రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛమైన వాతావరణం ఉండేలా, అలాగే మంచి ఆలోచనలతో ప్రజలు ముందుకు సాగాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్రప్రభుత్వము ప్రణాళిక చేసింది. రాష్ట్రాన్ని 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' గా తీర్చి దిద్దుతామని గౌరవ ముఖ్యమంత్రివర్యులు తెలిపియున్నారు.

కలిసి మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడానికి అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని జరుపుకోవడం అనే ఈ కార్యక్రమంలో భాగంగా కడప జిల్లాలోని అన్ని సహకార శాఖ కార్యాలయములో మరియు సహకార సంఘములలో మార్చి-2025 నెలలో మూడో శనివారము అయిన 15-03-2025వ తేదీన 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమము చేపట్టడము జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి అయిన శ్రీ జె.సురేష్ కుమార్ గారు అట్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము లిమిటెడ్, అట్లూరు నందు సహకార శాఖ సంఘము సిబ్బందితో కలిసి పాల్గొని సంఘ పరిసరాలు అంతటా శుభ్రం చేసినారు. ఇదే విధముగా జిల్లా సహకార శాఖ కార్యాలయములలో మరియు అన్ని సహకార సంఘములలో ఈ కార్యక్రమములో సహకార శాఖ మరియు సహకార సంఘముల సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతము చేయబడినది.

# "సహకార చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు" అనే అంశము పై 19-03-2025 తేదీన జరిగిన శిక్షణ కార్యక్రమము

అంతర్జాతీయ సహకార సంవత్సరము 2025 సందర్భముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్., విజయవాడ వారి సౌజన్యంతో ప్రొద్దుటూరు సహకార శిక్షణా కేంద్రము ఆధ్వర్యంలో కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, కడప ప్రధాన కార్యాలయము సమావేశ మందిరము నందు "సహకార చట్టములోని ముఖ్యమైన నిబంధనలు" అనే అంశంపై 19-03-2025వ తేదీన సహకార శాఖ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం మరియు వర్కుషాప్ జరిగినది.



ఈ సందర్భముగా జరిగిన శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముందుగా ప్రొద్దుటూరు సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ శ్రీ జి.శ్రీనివాసరావు వారు అధ్యక్షత వహించినారు. ప్రథమముగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార సంవత్సరము, 2025 సందర్భముగా సహకార శాఖ అధికారులకు వివిధ జిల్లాలలో శిక్షణ కార్యక్రమములను నిర్వహించుచున్నారు. ఈరోజు 19-03-2025వ తేదీన సహకార శాఖ అధికారులకు "సహకార చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు" అనే అంశంపై శిక్షణా కార్యక్రమమును ప్రారంభించుచున్నామని ఈ శిక్షణా కార్యాలయమునకు రిసోర్స్ పర్సన్స్‌గా గౌరవనీయులైన జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ జె.సురేష్ కుమార్ వారు వున్నారని తెలిపినారు. ఈ శిక్షణా కార్యక్రమములో గౌరవనీయులు జిల్లా సహకార శాఖ అధికారి, కడప వారు మాట్లాడుతూ ప్రస్తుతము సహకార శాఖ సిబ్బందికి చట్టపరమైన చర్యల విషయములో అటు

కార్యాలయములోనూ ఇటు క్షేత్రస్థాయిలోనూ, ఆవశ్యకత మేరకు దస్త్రాలు, నివేదికలు ఏ విధముగా ఉండాలో చాలామంది తెలుసుకోవాలని; విచారణ, తనిఖీలకు ఏ విధముగా దస్త్రాలు తయారుచేసి, ఉత్తర్వులు ఇవ్వాలి అనేది తెలియాలని; విచారణ, తనిఖీ, ప్రత్యేక ఆడిట్ నివేదికలు ఏ విధముగా తయారు చేయాలో తెలిసి ఉండాలని; చాలా మటుకు సర్చార్జి, ఆర్బిట్రేషన్ లాంటి వాటి విషయములో దస్త్రీకరణ, విధాన నిరూపణను ఏ విధంగా చేయాలో ఇంకా చాలామంది తెలుసుకోవాలని తెలిపారు. చేసింది నేరమని మనకు తెలిసినా, నేర నిరూపణ చట్టబద్ధంగా ఉన్నప్పుడే శిక్షకు అనుకూలత సిద్ధిస్తుంది, అట్లు కాని యెడల సదరు నేరస్తులు శిక్ష నుండి బయటపడడానికి అవకాశం ఏర్పడుతుంది, న్యాయపరమైన విధివిధానాలను పాటించుటలో అసంపూర్తి నిండడం చేత, కార్యాచరణ లోని సాంకేతిక హేతువులలో హేతువులతో కక్షిదారులు న్యాయాలయాలలో సహకార శాఖ తీసుకొంటున్న చర్యలపై ప్రతికూలంగా ఉత్తర్వులు పొందుతున్నారు, లేదా స్టే ఉత్తర్వుల ద్వారా శిక్షను ఖరారు చేసే చర్యలను జాప్యం చేస్తున్నారు, లేదా పునర్విచారణ పేరుతో కాలదోషానికి తెరతీస్తున్నారు అని ఉద్ఘాటించారు. వీటన్నిటిని కొంతమేర నిలువరించడానికి ఈ శిక్షణ తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు.




ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సహకార చట్టంలోని ముఖ్యమైన అంశములు అయిన ఎంక్వైరీ, ఇన్స్పెక్షన్, ఆడిట్, సర్చార్జి, ఆర్బిట్రేషన్ మరియు లిక్విడేషన్ అంశములపై చాలా విపులంగా ఉదాహరణలతో సిబ్బందికి అర్థమయ్యేలా వివరించడం జరిగినది. శిక్షణా కార్యక్రమం అనంతరము ప్రొద్దుటూరు సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ అభిప్రాయం సేకరించారు. అనంతరము శిక్షణ కార్యక్రమము ముగించడం అయినది.

2025

# International Year of Cooperatives

Cooperatives Build a Better World

# DEPARTMENT OF COOPERATION

- DISTRICT COOP. OFFFICE, ANNAMAYYA DISTRICT @ RAYACHOTY
- MARCH, 2025 COMPAIGNS

# సహకార సంఘముల గురించి అవగాహన కార్యక్రమము

- అంతర్జాతీయ సహకార సంవత్సరం-2025 లో భాగంగా, మదనపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము, మదనపల్లె వారు మదనపల్లె మండల హెడ్ క్వార్టర్స్ లో ఉన్న బూన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను ఎంచుకోవటం జరిగినది.

# MADANAPALLI P.A.C.S.



- బూన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులందరికీ సహకార సంఘముల యొక్క పనితీరు గురించి, సమాజ అభివృద్ధి లో సహకార సంఘాల పాత్ర, నిర్వాహణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము రైతులకు ఎటువంటి ఆర్ధిక అవసరాలు తీరుస్తున్నవో మరియు ఇతర సేవలు ఇస్తున్నవో మొదలగు విషయాల గురించి సహాయ రిజిస్ట్రారు బి.దుర్గమ్మ, ఎ. ప్రవీణ్ కుమార్ వారు అవగాహన కల్పించటం జరిగినది.

# బూన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్



# మార్చ్,05 - విద్యార్థులకు వ్యాస రచనపోటీలు నిర్వహించటం

- 05.03.2025 న బూన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ smt. రమాదేవి గారి అధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులందరికీ వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగినది.
- "ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములు రైతులకు ఎటువంటి ఆర్థిక అవసరాలు తీరుస్తున్నవో మరియు ఇతర సేవలు ఇస్తున్నవో" విషయంగురించి విద్యార్థులు చాలా చక్కగా వ్రాసారు.

# వ్యాస రచన పోటీలు


Everything is easy when you are
But Nothing is easy when
Education is the most powerful
Which you can use to Change
I Never Dream
I Worked
Galaxy A34 5G

బాగా వ్రాసిన ముగ్గురు విద్యార్థులకు మొదటి, ద్వితీయ మరియు తృతీయ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగినది. వ్యాస రచన పోటీలో పాల్గొన్న విద్యార్థులకు కూడా బహుమతులు ఇవ్వడం జరిగినది.



# మార్చి 15- క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం

- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణ ఆంధ్ర ” గురించి Smt. S. ముంతాజ్, మేనేజర్ ,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి ., సుండుపల్లె బ్రాంచి వారి అధ్వర్యంలో 15.03.2025 న లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ , సుండుపల్లె విద్యార్థులకు అవగాహన కల్పించటం జరిగింది.
- “స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణ ఆంధ్ర ” లో భాగంగా స్కూల్ పరిసరాలను శుభ్రపరిచినారు మరియు లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ , సుండుపల్లె , విద్యార్థుల చేత ప్రతిజ్ఞ ను చేయించటం జరిగినది.
- ప్రోగ్రాం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు , బ్యాంకు సూపర్వైజరు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణ ఆంధ్ర - ప్రతిజ్ఞ



# స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణ ఆంధ్ర - ప్రతిజ్ఞ



# క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం

- మదనపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము,మదనపల్లె వారి ఆధ్వర్యంలో “ స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ” కార్యక్రమము బూన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, మదనపల్లె నందు జరిగింది.
- “ Clean and Green Program” సంబంధించిన ప్రతిజ్ఞ ను బూన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, మదనపల్లె విద్యార్థుల చేత చేయించటం జరిగినది.
- అనంతరం విద్యార్థులందరూ ప్రోగ్రాం లో భాగంగా వారి స్కూల్ పరిసరాలను శుభ్రం చేసి , “ Clean and Green Program” ను విజయవంతంగా ముగించినారు.
- ప్రోగ్రాం లో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు smt. రమాదేవి , విద్యార్థులు , బి దుర్గమ్మ, సహాయ రిజిస్ట్రారు, ఎ. ప్రవీణ్ కుమార్, సహాయ రిజిస్ట్రారు, పి. కరుణాకర్ రెడ్డి ,సిఇవో,గంగుల్ రెడ్డి సంఘ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.

# Clean and Green Program”



# Clean and Green Program”



# DEPARTMENT OF COOPERATION

- THANK YOU
- ANNAMAYYA DISTRICT @ RAYACHOTY

## అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా ది.10.02.2025 న గౌరవ కలెక్టర్ చేతులు మీదగా లోగో మరియు స్టాంప్ అవిష్కరణ.

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 (IYC-2025) సందర్భంగా కర్నూలు జిల్లా లోని శ్రీయుత గౌరవ కలెక్టర్ గారు అయిన శ్రీ పి. రంజిత్ భాష, ఐ.ఏ.ఎస్., గారి అద్యక్షతన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి బి. నవ్య, ఐ.ఏ.ఎస్., గారు మరియు జిల్లా సహకార అభివృద్ధి కమిటి సభ్యులు చేతుల మీదుగా అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 (IYC-2025) లోగో మరియు స్టాంప్ 10.02.2025 న కలెక్టర్ వారి కార్యాలయములో ఆవిష్కరించడం జరిగింది. దానిలో బాగంగా శ్రీయుత జిల్లా సహకార అధికారి, కర్నూలు జిల్లా ఐయిన శ్రీ యన్ రామాంజనేయులు గారు, జిల్లా సహకార సంఘం అభివృద్ధి కమిటి సమావేశం లో ఎజండా మరియు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025) సంవత్సరం మొత్తం ప్రణాళిక గురించి అందరి సభ్యులు కి వివరించడం జరిగినది.






# కంప్యూటరీకరణపై పద్ధతి గూర్చి సమావేశం

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా జిల్లా సహకార కేంద్రా బ్యాంక్ పర్సన్ ఇన్చార్జి చైర్మన్ గారైన, అయిన జాయింట్ కలెక్టర్ శ్రీమతి బి. నవ్య, ఐ.ఏ.ఎస్, గారి ఆధ్వర్యంలో, వ్యవసాయ సహకార సంఘాల సభ్యులకు కంప్యూటరీకరణపై అవగాహన కల్పించే సమావేశ కార్యక్రమం ఫిబ్రవరి 21 వ తేదీన జరిగింది. ఈ సమావేశంలో కంప్యూటరీకరణ ద్వారా సంఘాల లావాదేవీలు పారదర్శకంగా ఉంటాయని, సభ్యులకు నేటి ఆధునిక వ్యవస్థలతో అనుసంధానం అవ్వడం ఎంతో ప్రయోజనకరమని చైర్మన్ గారు వివరించారు సభ్యులకు సంఘములను కంప్యూటీకరణ చేయడం వలన కలిగే ఉపయోగాలను డిజిటల్ సాంకేతికత ఉపయోగించి సంఘాల నిర్వహణను సమర్ధవంతంగా చేసుకునే మార్గాలను వివరించారు. లెక్కల నిర్వహణ, డేటా భద్రత, ఆన్లైన్ లావాదేవీల వంటి అంశాలపై సమావేశ కార్యక్రమం జరిగింది. . ఈ సమావేశ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, కర్నూలు శ్రీ యన్ రామాంజనేయులు గారు , ముఖ్యకార్య నిర్వహణ అధికారి శ్రీ యమ్. విజయ కుమార్ గారు, జనరల్ మేనేజర్ పి. రామాంజనేయులు గారు, మరియు  కర్నూలు జిల్లా 43 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంల ముఖ్యకార్య నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.



## 2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భముగా కర్నూలు జిల్లాలో కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటి కన్వీనర్ల ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మీటింగ్ హాలు నందు ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశము

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 (IYC-2025) సందర్భంగా 06.03.2025 వ తేదీన జిల్లా సహకార అధికారులు శ్రీ ఎన్ రామాంజనేయులు గారు, కర్నూల్ మరియు యమ్ వెంకటసుబ్బయ్య గారు నంద్యాల, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్, కర్నూలు నందు నిర్వహించిన సమావేశానికి హాజరై కర్నూల్ మరియు నంద్యాల సిబ్బందికు కంప్యూటర్రేజేషన్ ప్యాక్స్, E-KYC, మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ గోదాములు మరియు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్ తదితర అంశాల గురించి చర్చించినారు.



**జిల్లా సహకార అధికారి, కర్నూలు జిల్లా మరియు జిల్లా సహకార తనిఖీ అధికారి, & విభాగేయ సహకార అధికారి, కర్నూలు / ఆదోని వారి కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) ది.15.03.2025 న ఆఫీస్ స్టాఫ్ తో నిర్వహించినప్పటి దృశ్యములు**









**జిల్లా సహకార తనిఖీ అధికారి, కర్నూలు**







## విభాగేయ సహకార అధికారి, కర్నూలు







# విభాగేయ సహకార అధికారి, ఆదోని







**స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) ది.15.03.2025 న PACSs స్టాఫ్ తో నిర్వహించినప్పటి దృశ్యములు**

**ఉల్చాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం**





# పెద్దకడబూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం







# నందవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం






# గోనెగొండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం






# అస్పరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం






## <u>మంచాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం</u>





ఉప్పర్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం





## <u>మద్దికెరా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం</u>





## <u>ది కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్.</u>




Digitally Signed by Nettem
Ramanjaneyulu
Date: 16-04-2025 15:26:26
Reason: Approved

# నంద్యాల జిల్లాలో ఉన్నత పాఠశాలలో 8,9 తరగతులు చదువుచున్న విద్యార్థిని, విదార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల నివేదిక

2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరంగా పురస్కరించుకొని శ్రీయుత జిల్లా కలెక్టర్, నంద్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో 30-01-2025వ తేదీన జరిగిన డిస్ట్రిక్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటి మీటింగ్ నందు శ్రీయుత కలెక్టర్, నంద్యాల జిల్లా వారి ఆదేశాల మేరకు 2025 మార్చి మాసములో నంద్యాల జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాలలో 8, 9 తరగతులు చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులకు సహకార సంఘాల నిర్వహణ, సహకార విలువలు, సహకార సూత్రాల గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ వ్యాస రచన పోటీలలో పాల్గొన్న స్కూళ్ళ వివరములు విద్యార్థిని, విద్యార్థులు వ్రాసిన ఆన్సర్ షీట్స్ మరియు ఫోటోలకు సంబంధించిన నివేదికను సమర్పించుచున్నాను. పై వ్యాస రచనలో పోటీలలో విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి సంవత్సరం జులై మొదటి శనివారం నిర్వహించే అంతర్జాతీయ సహకార దినోత్సవం రోజున బహుమతులను అందజేయడం జరుగుతుంది.

**(1) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెలుగోడు, నంద్యాల జిల్లా. (శ్రీశైలం నియోజకవర్గం)**

పై స్కూలు నందు 8,9 తరగుతల విదార్థులకు ఒక రోజు ముందుగా సహకార సంఘాల నిర్వహణ గురించి మరియు సహకార విలువలు, సహకార సూత్రాల గురించి తెలియజేసి వ్యాస రచన పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయుని అనుమతితో పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరిగినది. ఇందులో 41 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఆన్సర్ షీట్స్, ఫోటోలు జతపరచుచున్నాను.

**(2) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆలమూరు, నంద్యాల జిల్లా. (ఆళ్ళగడ్డ నియోజకవర్గం)**

పై స్కూలు నందు 8,9 తరగుతల విదార్థులకు ఒక రోజు ముందుగా సహకార సంఘాల నిర్వహణ గురించి మరియు సహకార విలువలు, సహకార సూత్రాల గురించి తెలియజేసి వ్యాస రచన పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయుని అనుమతితో పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరిగినది. ఇందులో 39 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఆన్సర్ షీట్స్, ఫోటోలు జతపరచుచున్నాను.

**(3) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాపిరేవుల, నంద్యాల జిల్లా. (నంద్యాల నియోజకవర్గం)**

పై స్కూలు నందు 8,9 తరగుతల విదార్థులకు ఒక రోజు ముందుగా సహకార సంఘాల నిర్వహణ గురించి మరియు సహకార విలువలు, సహకార సూత్రాల గురించి తెలియజేసి వ్యాస రచన పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయుని అనుమతితో పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరిగినది. ఇందులో 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఆన్సర్ షీట్స్, ఫోటోలు జతపరచుచున్నాను.

**(4) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోలూరు, నంద్యాల జిల్లా. (నంద్యాల నియోజకవర్గం)**

పై స్కూలు నందు 8,9 తరగుతల విదార్ధులకు ఒక రోజు ముందుగా సహకార సంఘాల నిర్వహణ గురించి మరియు సహకార విలువలు, సహకార సూత్రాల గురించి తెలియజేసి వ్యాస రచన పోటీలు పాఠశాల ప్రధానోపాద్యాయుని అనుమతితో పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరిగినది. ఇందులో 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఆన్సర్ షీట్స్, ఫోటోలు జతపరచుచున్నాను.

**(5) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోవెలకుంట్ల, నంద్యాల జిల్లా. (బనగానపల్లె నియోజకవర్గం)**

పై స్కూలు నందు 8,9 తరగుతల విదార్ధులకు ఒక రోజు ముందుగా సహకార సంఘాల నిర్వహణ గురించి మరియు సహకార విలువలు, సహకార సూత్రాల గురించి తెలియజేసి వ్యాస రచన పోటీలు పాఠశాల ప్రధానోపాద్యాయుని అనుమతితో పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరిగినది. ఇందులో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఆన్సర్ షీట్స్, ఫోటోలు జతపరచుచున్నాను.

**(6) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందికొట్కూరు, నంద్యాల జిల్లా. (నందికొట్కూరు నియోజకవర్గం)**

పై స్కూలు నందు 8,9 తరగుతల విదార్ధులకు ఒక రోజు ముందుగా సహకార సంఘాల నిర్వహణ గురించి మరియు సహకార విలువలు, సహకార సూత్రాల గురించి తెలియజేసి వ్యాస రచన పోటీలు పాఠశాల ప్రధానోపాద్యాయుని అనుమతితో పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరిగినది. ఇందులో 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఆన్సర్ షీట్స్, ఫోటోలు జతపరచుచున్నాను.

**యన్.నరసింహా రెడ్డి**
**సి.ఇ.ఒ. నంద్యాల జిల్లా.**




**2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భముగా**
**మార్చి మాసం నందు నంద్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెలుగోడు నందు**
**8,9 తరగతులు చదువుచున్న విద్యార్థిని, విదార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలు**






2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భముగా
మార్చి మాసం నందు నంద్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆలమూరు నందు
8,9 తరగతులు చదువుచున్న విద్యార్థిని, విదార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలు






2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భముగా
మార్చి మాసం నందు నంద్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాపిరేవుల నందు
8,9 తరగతులు చదువుచున్న విద్యార్థిని, విదార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలు






**2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భముగా**
**మార్చి మాసం నందు నంద్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోలూరు నందు**
**8,9 తరగతులు చదువుచున్న విద్యార్థిని, విదార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలు**






**2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భముగా**
**మార్చి మాసం నందు నంద్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోవెలకుంట్ల నందు**
**8,9 తరగతులు చదువుచున్న విద్యార్థిని, విదార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలు**






**2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భముగా**
**మార్చి మాసం నందు నంద్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందికొట్కూరు నందు**
**8,9 తరగతులు చదువుచున్న విద్యార్థిని, విదార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలు**



**అంతర్జతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సందర్భంగా అనంతపురము జిల్లలో మార్చి నెలలో జరిగిన కార్యక్రమములు**

**05.03.2025 తేదీన**

అంతర్జతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) సంవత్సరం సందర్భంగా అఫీషియల్ పి.ఐ.సి , గోడిసలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము తరుపున 05-03-2025 వ తేదిన గోడిసలపల్లి ZP హైస్కులు నందు 8, 9 వ తరగతి విద్యార్థులకు సహకార విధానములో "ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము లు ఏ విధంగా రైతులకు క్రెడిట్ సదుపాయాలు కల్పిస్తున్నారు " అనే అంశము పై వ్యాసరచన పోటీలను ( Essay writing competition) ను అఫీషియల్ పి.ఐ.సి , సి.ఈ.ఓ మరియు శ్రీమతి శశికళ , హెడ్ మాస్టర్ గారి నేతృత్వములో నిర్వహించినాము వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను మన సహకార సంఘము తరుపున ఇవ్వడము జరిగినది.

**శ్రీధరఘట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము తరపున zp హై స్కూల్, శ్రీధరఘట్ట నందు జరిగిన వ్యాసరచన పోటీలు**






**<u>గోదిసలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము</u>**




GOOD MANNERS

ఆంధ్రప్రభ
Jakier

# శ్రీధరఘట్టలో సహకార సొసైటీ సంవత్సర వేడుకలు



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్ మార్చి 5 (ఆంధ్ర ప్రభ):** మండల పరిధిలోని శ్రీధరఘట్ట గ్రామంలో అంతర్జాతీయ సహకార సొసైటీ వేడుకలను నిర్వహించారు. ప్రాథమిక సహకార సొసైటీ సీఈఓ నాగరాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏ విధంగా రైతులకు ఉపయోగపడుతుందనే విధానంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి విజేత అఖిల, రెండవ విజేత రేష్మ, మూడవ దీపిక గెలుపొం దారు. వీరికి సొసైటీ తరపున బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సతీష్ బాబు, టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, టీడీపీ నాయకులు ఎర్రిస్వామి, ఉపాధ్యాయులు, సొసైటీ సిబ్బంది వినోద్ తదితరులు పాల్గొన్నారు.

08.03.2025 తేదీన

ఐఖ్య రాజ్య సమితి అధికారికంగా 2025 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా (IYC) సహకార సమస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించాలని నినాదంలో భాగంగా అనంతపురము జిల్లా లో ప్రశాంతి జిల్లా పరస్పర సహాయక సహకార సంఘముల ఫెడరేషన్ లిమిటెడ్ నందు జరిగిన కార్యక్రమములు






జిల్లా సహకార అధికారి, అనంతపురము జిల్లా ఆఫీసులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) ది.15.03.2025 న జిల్లా అధికారిని మరియు ఆఫీస్ స్టాఫ్ తో నిర్వహించినప్పటి దృశ్యములు.





ఇ. అరుణ కుమారి,

జిల్లా సహకార అధికారి,

అనంతపురము.